ప్రజాశక్తి

సోమవారం 19 ఆగస్టు 2024 8 పేజీలు



తిరుపతి

చిత్తూరు



నేడు శ్రీసిటీకి సిఎం చంద్రబాబు

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 19న సోమవారం శ్రీసిటీలో పలు పరిశ్రమలకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో శ్రీసిటీ లో శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, పర్యటన ఏర్పాట్లపై అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీసిటీలో ఎనిమిది పరిశ్రమలకు భూమిపూజ, 16 పరిశ్రమలు ప్రారంభానికి, ఐదు పరిశ్రమలకు ఎంఒయులు చేపట్టనున్నారు. హెలిపాడ్ నుంచి బిజినెస్ సెంటర్ వరకు ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్‌రన్ నిర్వహించారు. సోమవారం ఉదయం 11.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని, అక్కడినుంచి హెలికాప్టర్‌లో 11.40 గంటలకు బయల్దేరి 11.55 గంటలకు శ్రీసిటీ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 12.10 గంటలకు శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్ చేరుకుని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. తిరిగి 2.55 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు కులశేఖర్, రాజేంద్ర, ఆర్డీఓ కిరణ్ కుమార్,

2లో

శ్రీసిటీలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ..

జూనియర్ డాక్టర్స్ వినూత్న నిరసన

ప్రజాశక్తి -తిరుపతి సిటీ కోల్కత్తా ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ లో జరిగిన అఘాయిత్యానికి నిరసనగా ఆదివారం స్విమ్స్ రెసిడెంట్స్ డాక్టర్స్ ఫ్లాష్‌మాబ్ వేశారు. స్విమ్స్ ప్రధాన ద్వారం ఎదురుగా వైద్య విద్యార్థులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా వైద్య విద్యార్థులు డాన్స్ రూపంలో ప్రదర్శించారు. నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్ స్విమ్స్ డాక్టర్స్‌కు మద్దతు తెలిపారు. పేషెంట్ అటెండెంట్స్ డాక్టర్స్ కి సపోర్ట్‌గా నిలిచారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్లు మాట్లాడుతూ సెంట్రల్ ప్రొటెక్షన్ ఆక్ట్ అమలు లోకి రావాలని , నేరస్థులను కఠినంగా శిక్షించేవరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధీరజ్ పాల్గొన్నారు.

సిపిఎం ధర్నాతో మూర్ఛరోగులకు మందులు పంపిణీ

స్విమ్స్‌లో మూర్ఛరోగుల నిరసన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ మూర్ఛ రోగులకు రెండు నెలలకు ఒకసారి స్విమ్స్ ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే మందులు ఇవ్వకపోవడంతో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించారు. ఉదయాన్నే మందుల కోసం వచ్చిన మూర్ఛ రోగులకు మందులు

2లో

వార్త తరువాయి..

నేడు శ్రీసిటీకి సిఎం చంద్రబాబు

జోనల్ మేనేజర్ ఏపీఐఐసి చంద్ర శేఖర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మధుసూధన్ రావు, శ్రీసిటీ ప్రతినిధులు పీ. ముకుంద రెడ్డి, రెసిడెంట్ డైరెక్టర్ భగవాన్ పాల్గొన్నారు.

700 మంది పోలీసులు మోహరింపు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన దృష్ట్యా, కార్యక్రమం సజావుగా, విజయవంతమయ్యేలా పోలీసు శాఖ విస్తతమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదివారం పర్యవేక్షించారు. సీఎం శ్రీ సిటీ పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, కాన్వాయ్ రిహార్సల్ చేశారు. సుమారు 700 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హెలిపాడ్, శంకుస్థాపన చేయు ప్రదేశాల వద్ద పటిష్టమైన బ్యారికేడ్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులకు సూచించారు.

సిపిఎం ధర్నాతో మూర్ఛరోగులకు మందులు పంపిణీ

లేవని చెప్పడంతో బాధతో వెనుదిరిగారు. విషయం తెలుసుకున్న సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం అక్కడకు చేరుకుని మూర్ఛ రోగులతో కలిసి ధర్నా నిర్వహించారు. రెండు నెలలకు ఒకసారి ఇచ్చే మూర్ఛ మందులు కూడా స్విమ్స్ ఆస్పత్రిలో లేవా? అని ప్రశ్నించారు. మూర్ఛ రోగుల జీవితాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. మందులు పంపిణీ చేసే వరకూ ఇక్కడినుంచి కదిలేదని లేదని చెప్పడంతో, ఆస్పత్రి సిబ్బంది మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, గిరిబాబు, రాణి, సుబ్రమణ్యం రెడ్డి, మురళి నాయుడు, నగీన , హసన్, వేణుగోపాల్, అలేఖ్య, మస్తాన్, శంకరయ్య, జై రామయ్య పాల్గొన్నారు.

వేరికోస్ వెయిన్స్ శిబిరాలు మరిన్ని అవసరం : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ప్రజల్లో రోజు రోజుకూ పెరుగుతున్న కాళ్లలో సిరల వాపు అనే వేరికోస్ వెయిన్స్ నిర్ధారణ, నివారణకు మరిన్ని శిబిరాలు అవసరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. యు. శ్రీహరి అన్నారు. ఆదివారం తిరుచానూరులో భువనేష్ కనస్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ సౌజన్యంతో మెగావిన్ వాస్క్యులర్ కేర్ నిర్వహించిన వేరికోస్ వెయిన్స్ ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేశారు. భువనేష్ కనస్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ ఎండీ వి. మల్లిఖార్జున్ అధ్యక్షత వహించారు. ఇఎస్ఐ ఆసుపత్రి విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ కె. బాల శంకరరెడ్డి మాట్లాడుతూ చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాల నుంచి వచ్చిన వైద్య నిపుణల సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. మెగావిన్ వాస్క్యులర్ కేర్ వైద్యులు డాక్టర్ పి. విజయ్‌కుమార్ మాట్లాడుతూ తిరుపతిలోని డాక్టర్ హరినాథ్ ఆసుపత్రిలో ప్రతి శుక్రవారం తాము అందుబాటులో ఉంటామని, అవసరమైన వారికి ఉచితంగా కలర్ డాప్లర్ టెస్ట్ చేస్తామని తెలిపారు. మెగావిన్ వైద్యులు డాక్టర్ హరీష్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

21న మహతిలో తేజస్విని కూచిపూడి నృత్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

చిన్ననాటి నుండి కూచిపూడినాట్యంపై మక్కువతో నేర్చుకున్నానని, ఈ నెల 21న తిరుపతి 'మహతి కళాక్షేత్రం వేదికగా రంగప్రవేశం చేస్తున్నానని తేజస్విని కొరముట్ల తెలిపారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తన తొమ్మిదో ఏటా నుండి కూచిపూడి నాట్యం పై శిక్షణ పొందానన్నారు. యునైటెడ్ కింగ్డమ్ (యూకె)లో నివసిస్తున్న వారికి భారతీయ సంస్కతి, సాంప్రదాయాలను గౌరవిస్తారు అనడానికి తన కూచిపూడి నాట్య శిక్షణ ఓ ప్రతిబింబం అన్నారు. కూచిపూడి రంగప్రవేశ కార్యక్రమానికి కళాభిమానులు అందరూ వచ్చి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తండ్రి ఉదయ్ శంకర్ పాల్గొన్నారు.

తప్పుచేస్తే ఎవరికైనా శిక్ష తప్పదు

టిటిడిలో ఫైళ్లు దగ్ధంపై పలువురి ఉద్ఘాటన

ఘటనా స్థలంలో టిడిపి, జనసేన నేతలు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

టిటిడి పరిపాలనా భవనంలోని ఇంజినీరింగ్ విభాగంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనను ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులుకు వీడియో ద్వారా ఆధారాలను పోలీసులు, విజిలెన్స్ అధికారులు వివరించారు. అనంతరం ఎంఎల్ఎ మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి పాలనా నిర్వహణకు గుండెకాయ టిటిడి పరిపాలనా భవనమని, అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరమని అన్నారు. బైపాస్‌రోడ్లను పర్యవేక్షించే డిఇకి సంబంధించిన ఫైళ్లు మాత్రమే దగ్ధం కావడం పలు సందేహాలకు తావిస్తోందన్నారు. గత ఐదేళ్లలో జరిగిన ఇంజినీరింగ్ పనుల్లో అవకతవకలకు సంబంధించి పలువురికి విజిలెన్స్ తాఖీదులు జారీ అయిన నేపథ్యంలో ఈ ఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. తప్పుచేసిన వాళ్లు సాంకేతిక కారణాలతో చట్టం నుంచి తప్పించుకున్నా, శ్రీ వెంకటేశ్వర స్వామి శిక్ష నుంచి తప్పించుకోలేరన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్, కార్పొరేటర్ ఆర్సీ మునికష్ణ, రవి నాయుడు, ఊట్ల సురేంద్ర నాయుడు, ఆర్కాట్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఇదంతా వైసిపి కోవర్టుల కుట్రే : సప్తగిరి ప్రసాద్

చిత్తూరు అర్బన్ : టీటీడీ పరిపాలన భవనంలోని ఇంజనీరింగ్ విభాగంలో ఫైల్స్ దగ్ధం చేయటం వైసీపీ కోవర్టుల కుట్రేనని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆరోపించారు. ఆదివారం చిత్తూరు జిల్లా టీడీపీకార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీటీడీలో కొంతమంది అంతర్గతంగా తిష్ట వేసి అరాచకాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఇంజనీరింగ్ శాఖలో జరిగినటువంటి అవినీతిని, అక్రమాలను కప్పిపుచ్చాలని ఈ ఫైల్స్ దగ్ధం చేసి అగ్ని ప్రమాదంగా చిత్రీకరించి తప్పించుకొనే ప్రయత్నం చేస్తునారన్నారు. హుండీ ఆదాయాన్ని, ప్రసాదాల తయారీలో దోచుకున్నారని, అవన్నీ బయటపడతాయనే ఫైల్స్‌ని మాయం చేయటానికి కుట్ర పన్నారని ఆరోపించారు. మదనపల్లి, అమరావతి, పోలవరం, తహశీల్దార్ కార్యాలయంలో మైన్స్ శాఖలో, అదే విధంగా బ్రేవరేజెస్ శాఖలో జరిగిన అవినీతిని మట్టుపెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. సీబీసీఐడీ విచారణ జరిపించాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో నాయకులు మోహన్ రాజ్, వెంకటేష్ యాదవ్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

జగన్ కనుసన్నల్లోనే...

రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి హయాంలో జరిగిన అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని వాటికి సంబందించిన దస్త్రాలను అగ్నిప్రమాదాలను సష్టించి దగ్ధం చేస్తున్నారని, జగన్ కనుసన్నల్లోనే దస్త్రాల దహనం జరుగుతోందని టిడిపి తిరుపతి పార్లమెంటు డివిజన్ అధ్యక్షులు జి.నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అనేక శాఖల్లో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. వేల ఎకరాలకు సంబంధించి ప్రభుత్వ భూములను తమ వారికి కట్టబెట్టడానికి కుట్రలు చేశారని అన్నారు. టిటిడికి సంబందించి జగన్ మొదట్లో తన బాబాయిని, తిరుపతి మాజీ శాసనసభ్యుడు కరుణాకర్రెడ్డి, ధర్మారెడ్డిని నియమించుకొని భారి అక్రమాలకు తెరదీశారన్నారు. తన కమారుడిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని టిటిడి నిధులు రూ.1700 వందల కోట్లు సివిల్ వర్కులకు కేటాయించుకున్నారని, శ్రీవాణి ట్రస్ట్ పేరుతో వసూళ్లు చేసిన నిధులతో ఏమి పనులు చేశారో అన్నింటిపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. తుడా నిధులు, స్మార్ట్ సిటీ నిధులు దుర్వినియోగమయ్యాయన్నారు. టిటిడి చరిత్రలో ఎన్నడూ లేని విదంగా అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం వెనుక వైసిపి నేతల హస్తం ఉందని ఆరోపించారు. టిడిపి కార్పొరేటర్ ఆర్సి మునిక్రిష్ణ, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు, మనోహరాచారి పాల్గొన్నారు.

శ్రీవాణి ట్రస్ట్ దస్త్రాలనే కాల్చేశారు : కిరణ్‌రాయల్

శనివారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో జరిగిన అగ్నిప్రమాదంలో శ్రీవాణి ట్రస్టుకు సంబంధించిన దస్త్రాలనే కాల్చేశారని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ బాధ్యులు కిరణ్ రాయల్ ఆరోపించారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంకా వైసిపికి చెందిన వారు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్నారని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలకు సంబంధించిన దస్త్రాలను క్రమేపి దగ్ధం చేస్తున్నారన్నారు. దీపం వలన కాలిపోవడం ఏంటని, ఖచ్చితంగా ఉద్దేశ్యపూర్వకంగా ఎంతో ప్రాముఖ్యమైన దస్త్రాలను దగ్ధం చేసినట్టుగా తెలుస్తోందన్నారు. వైసిపికి కొమ్ముకాసిన అధికారులు తమ తప్పిదాలను బయటపడకుండా ఇటువంటి దురాగతాలకు పాల్పడుతున్నారన్నారు. త్వరలో మాజీ మంత్రి రోజా అరెస్ట్ కాబోతున్నారని, ఆమె పాస్‌పోర్టును అధికారులు స్వాధీనం చేసుకోవాలని పోలీసులను కోరారు. రోజాపై నిఘా పెంచి ఆమె విదేశాలకు పోకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సుమన్, సుమంత్ పాల్గొన్నారు.

వారంలో వాస్తవాలు నిగ్గుతేల్చాలి : చింతామోహన్

శనివారం రాత్రి టిటిడి పరిపాలన భవనంలో జరిగిన ప్రమాదం అనుమానాస్పదంగా కనిపిస్తోందని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని, వారం రోజుల్లో వాస్తవాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఫైల్స్ దహనాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

గుంటలకు కేరాఫ్ రేణి'గుంట' రహదారి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నుండి రేణిగుంట వైపు వెళ్లే మార్గంలో ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు రోడ్లు కోసివేయడంతో రాత్రి సమయాల్లో ఆ మార్గంలో వెళ్లేటటువంటి ద్విచక్ర వాహనదారులు తోపాటు వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడి కాళ్లు చేతులు విరిగి ఆసుపత్రి పాలవుతున్నారు. ఇటు మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, అటు ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని వాహనదారులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఈ రోడ్డు గుంతగా ఏర్పడి గొయ్యి లాగా మారినా అధికారులు అటువైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు. ఈ గోతి కిందనే మున్సిపల్ కార్పొరేషన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ పైప్లైన్ వెళుంది. తిరుపతి– రేణిగుంట మార్గంలో రోజూ వందలాది వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. తారు రోడ్డు గొయ్యి పూడ్చకపోవడం వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోయేలా ఉంది .అధికారులు ఆ గోయి వద్ద బారికేడ్స్ పెట్టి చేతులు దులుపుకోవడం తప్ప శాశ్వత పనులు చేయడం లేదు. అయినా రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మరోపక్క తిరుపతి నుంచి రేణిగుంట వైపు వెళ్లేటటువంటి మార్గంలో రాత్రి సమయంలో రోడ్డుపై లైట్లు లేకపోవడంతో వాహనాలకు ఉన్నటువంటి లైట్లు తోనే వాహనం నడుపుకుంటూ వెళ్లడంతో అక్కడ ఉన్నటువంటి గోతులు కనబడకపోవడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - తిరుపతి మంగళం

భారత మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జీవిత సాఫల్య పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్. సరోజనమ్మ తెలిపారు. ఆదివారం తిరుపతిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ రాధాకష్ణన్ 126వ జయంతిని పురస్కరించుకుని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సెప్టెంబర్ 8న తిరుపతిలో చేపట్టనున్న గురుపూజోత్సవం కార్యక్రమంలో జీవిత సాఫల్య బంగారు నంది పురస్కారాలు, ఎక్సలెన్సీ పురస్కారాలు, ఉత్తమ గురువుల పురస్కారాలతో అర్హులైన వారిని గౌరవంగా సత్కరించాలని నిర్ణయించుకుంది. ఆగస్టు 28 లోగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల వారు తమ వ్యక్తిగత, సేవా రంగాల పరిచయాలతో దరఖాస్తులను 6302908528, 9705313061, 9440225924 వాట్సాప్ నెంబర్లకు పంపాలని, అభ్యర్థుల ఎంపికలో షరతులు వర్తిస్తాయని పేర్కొన్నారు.

పోలీసులపై దాడిచేసిన వారిని బహిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి అలిపిరి పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసులపై తిరుపతి ఎమ్మెల్యే అనుచరులంటూ పోలీస్ స్టేషన్ వద్దనే దాడి చేసిన వారిని, పార్టీ అధిష్టానం జనసేన పార్టీ నుండి తొలగించాలని సిపిఎం నగర కార్యదర్శి టి .సుబ్రమణ్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి డ్యూటీలో ఉన్న అలిపిరి పోలీసులు మున్సిపల్ పార్క్ వద్ద నెంబర్ లేని స్కూటర్‌పై వెళుతుంటే అనుమానం వచ్చి ఆపారని, నెంబర్ ప్లేట్ లేని కారణంగా స్కూటర్ను అలిపిరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. స్కూటర్ ఇవ్వకపోతే డ్యూటీ లేకుండా చేస్తానని పోలీసులను బెదిరించడం సభ్యత కాదని అన్నారు. ఈ సంఘటనకు కారకులైన వారిపై ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ కేసు నమోదు చేశారన్నారు. పోలీసులపై దాడులకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉంటున్న తిరుపతి ప్రాంతంలో జరిగిన ఈ సంఘటనను సిపిఎం ఖండిస్తోందన్నారు. తిరుపతి లో పోలీసులపై దాడి చేసే సంస్కతి ఎవరు ప్రోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీస్ ఉన్నతాధికారులను కోరారు.

తిరుమలలో అనధికార వ్యక్తుల ఏరివేత

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల బాలాజీ నగర్‌లో అనధికారికంగా ఉన్న వ్యక్తులపై టీటీడీ విజిలెన్స్, పోలీస్ తనిఖీలు చెపట్టారు. టీటీడీ సివిఎస్‌వో శ్రీధర్ ఆదేశాలతో టీటీడీ విజిలెన్స్, భద్రతా సిబ్బంది స్థానిక పోలీసుల సహకారంతో ఆదివారం తిరుమలలోని బాలాజీ నగర్ వెనుక భాగంలో ఉన్న కార్మికుల నివాసాలపై దాడులు నిర్వహించారు.గతంలో తిరుమలలో వివిధ నిర్మాణ పనుల్లో కూలీలుగా పనిచేసిన కార్మికుల కోసం తాత్కాలిక షెడ్లను వారి నివాసం కోసం ఏర్పాటు చేశారు. అయితే, తిరుమలలో పనులు పూర్తయినప్పటికీ, కాంటాక్టర్ వెళ్లిపోయినప్పటికీ, చాలా మంది ఇప్పటికీ 70కి పైగా షెడ్లలో తిరుమలలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో కొంతమంది అనధికార వ్యక్తులుఉన్నారు. తిరుమల భద్రతను దష్టిలో ఉంచుకుని విజిలెన్స్ అధికారులు ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య నిర్వహించిన జాయింట్ ఆపరేషన్‌లో కార్మికుల జాబితాను ధవీకరణ కోసం ఇంజినీరింగ్ విభాగానికి పంపించారు. అనధికారికంగా ప్రవేశించే వారిని నిలువరించేందుకు ఇకపై ఇలాంటి దాడులు నిరంతరాయంగా నిర్వహింపబడతాయని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. కావున తిరుమలలో అనధికారికంగా నివసిస్తున్న వ్యక్తులు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ తెలియజేస్తోంది.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆదివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆర్‌ఆర్ ప్రొవిజన్ ప్రభాకర్ రెడ్డి దాతృత్వంతో 20 మంది ప్రత్యేక ప్రతిభావంతులకు కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రత్యేక ప్రతిభా వంతులకు ప్రతినెలా మూడవ ఆదివారం కూర గాయలు, గుడ్లు పంపిణీ ప్రారంభించి సంవత్సరం పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నాగరాజు, చెంచు నారాయణ, రాధయ్య, శ్రీనివాసాచారి, సుబ్రహ్మణ్యం, రజిని, ప్రసాద్, ఇబ్రహీం పాల్గొన్నారు.

యువతి ఆచూకీ తెలపండి..

- పోలీసులకు తల్లి వినతి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: యువతి ఆచూకీ తెలపాలని ఓ తల్లి పోలీసు లకు విజ్ఞప్తి చేసింది. ఆదివారం బంగారు పాళ్యం మండలం తగ్గువారి పల్లికి చెందిన ముత్యాలు కుమార్తె గౌరి(22) మేస్త్రీ పనికి వెళ్తొస్తానని చెప్పి శనివారం వెళ్లింది. సాయంత్రం తిరిగి ఇంటికి రాకపోవడంతో పరిసరా ల్లో, బంధువుల వద్ద వెతికారు. ఈమెకు రెండు సంవత్సరాల చిన్న పాప ఉంది. గౌరీ కనిపించక పోవడంపై పోలీస్‌స్టేషన్‌లో తల్లి ఫిర్యాదు చేసింది. ఈ ఫొటోలో ఉన్న గౌరీ ఆచూకీ తెలిసిన వారు వెంటనే 7330819165 నెంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

రైతులకు కేవైసీ తప్పనిసరి: శ్రీధర్

ప్రజాశక్తి-యర్రావారిపాళ్యం: ప్రాథమిక సహకార సంఘం సభ్యులైన రైతులు కేవైసీ తప్పని సరిగా చేసుకోవాలని మండల సహకార సంఘం నిర్వహణ అధికారి శ్రీధర్, ఇన్‌చార్జ్ అరుణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు తమ పాన్ కార్డులు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం నకలును సెప్టెంబరు 5వ తేదీ లోపు కార్యాలయంలో అందించి కేవైసీ పూర్తి చేసు కోవాలని సూచించారు. కేవైసీ చేసుకున్న వారికి మాత్రమే రానున్న సహకార సంఘం ఎన్నికల్లో ఓటు హక్కు ఉంటుందని ఆయన తెలిపారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: మండలంలోని కోట పోలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. తిరుపతి ఎన్‌పి అరవింద కంటి ఆస్పత్రి సహకారంతో కొగిలి జయరామిరెడ్డి ఛారిటబుల్ సొసైటీ ఛైర్మన్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరాన్ని ఇస్రో డిప్యూటీ డైరెక్టర్ రమేష్‌బాబు ప్రారంభించారు. దాదాపు 20 గ్రామా లకు చెందిన 150 మంది కంటి వైద్య పరీక్ష లు చేయించుకున్నారు. 40 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. వారికి ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తామని ట్రస్ట్ ఛైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, మోహన్, పృథ్వి, రాజేష్ రెడ్డి పాల్గొ న్నారు.

ఘనంగా మహా కుంభాభిషేకం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట. మండలంలోని ఎస్‌వి పురం సీతారామ స్వామి ఆలయ కుంభాభిషేక ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వ హించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వేద పండితు లు ఆశీర్వచనాలు అందించారు. సాయంత్రం సీతా రాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. రాత్రి సీతా రాముల విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు.

నాటు సారా స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: నాటు సారా స్థావరాలపై పోలీసులు విస్తృత దాడులు చేపట్టారు. మండలంలోని చిన్న నక్కలాంపల్లి సమీపంలో సోదాలు నిర్వహించారు. భారీ ఎత్తున నాటు సారా, చేసుకొని నాటు సారా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్వేటినగరం సీఐ హను మంతప్ప మాట్లాడుతూ ముందుగా అందిన సమాచారంతో దాడులు నిర్వహించామన్నారు. చిన్న నక్కలాం పల్లి సరిహద్దు అటవీ ప్రాంతంలో భారీ ఎత్తున నాటు సారా తయారీ కేంద్రాన్ని గుర్తించి అక్కడ సుమారు 175 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్కడే సారా తయారీకి ఉపయోగించే ప్లాస్టిక్ డ్రమ్ములు20, ఐరన్ డ్రమ్ములు 6, స్టీల్ బిందెలు 5, అల్యూమినియం పాత్రలు 4, ప్లాస్టిక్ బిందెలు ఐదింటిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

కర్నాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-పలమనేరు: అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యం స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ నరసింహ రాజు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పుంగనూరు కు చెందిన రవి అనే వ్యక్తి కారులో మద్యం తరలిస్తున్నాడనే సమాచారంతో తనిఖీలు చేపట్టామన్నారు. ఓ కారులో సుమారు రూ.85వేలు విలువైన మద్యం తరలిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. కారుతో సహా విలువ రూ.3లక్షల వరకూ ఉంటుందని పట్టు బడ్డ రవిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

టాస్క్‌ఫోర్సు నిఘా

15 మంది అరెస్టు

నిందితులను చూపుతున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టాస్క్‌ఫోర్సు అధికారులు నిఘాతో శేషాచలం అడవుల్లోకి ఎర్రచందనం దుంగల కోసం అడవిలోకి చొరబడుతున్న 15 మందిని టాస్క్ ఫోర్సు పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకొని వారి నుండి సంచీలు, పిడిలేని గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నామని టాస్క్ ఫోర్సు అధికారులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఇన్‌ఛార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్‌పి పి శ్రీనివాస్ అధ్వర్యంలో ఆర్‌ఐ (రిజర్వుడు) కే.సురేష్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఆర్‌ఎస్‌ఐ విశ్వనాథ్ బృందం తిరుపతి సమీపంలోని మంగళం నుంచి కరకంబాడి మీదుగా బాలపల్లి వైపు కూంబింగ్ నిర్వహించారన్నారు. ఆదివారం ఉదయం టీఎన్ పాళ్యం సెక్షన్ కరకంబాడి సమీపంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి వైపున ఉన్న నిషేధిత అటవీ ప్రాంతంలో కొంత మంది వ్యక్తులు అడవిలోకి వెళుతూ కనిపించారన్నారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టగా కొందరు పారిపోయారని తెలిపారు. 15 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరు తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరుకు చెందిన అరుల్ , ఆనందన్ గోపాల్ , సేతు అన్నామలై , జయమణి , చక్రవర్తి , శివలింగం రామన్ , కుప్పుస్వామి కొలంద్దై , రంజిత్ మాణిక్యం , కుప్పన్ గోవిందన్ , గోవిందరాజ్ అరుణాచలం , శివలింగం మొట్టియన్ , ఏలుమలై, సంతోష్ శెల్వరాజ్ , మహేంద్రన్ గోవిందన్ , జయవేల్ లుగా గుర్తించామన్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని, కేసును ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో మాస్టర్ ప్లాన్

ద్రోణ ప్రతినిధులతో ఎమ్మెల్యే బొజ్జల సమీక్ష

సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అంతర్జాతీయ ప్రమా ణా లకు అనుగుణంగా శ్రీకాళహస్తీశ్వ రాలయ మాస్టర్ ప్లాన్ పనులు నిర్వహిం చాలని తగిన కార్యాచరణను సిద్ధం చేయా లని మాస్టర్ ప్లాన్ ద్రోణ సంస్థ ప్రతినిధు లను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయన ద్రోణ సంస్థ ప్రతి నిధులతో కలిసి ఆదివారం శ్రీకాళహస్తీశ్వరా లయంలో పర్యటించారు. అనంతరం ద్రోణ సంస్థ ప్రతినిధులు, ఆలయ అధికారులతో సమావేశమై మాస్టర్ ప్లాన్ పై సమీక్షించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ.100 కోట్ల అంచనాతో శ్రీకాళహస్తీశ్వ రాలయాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధిచేసేందుకు మాస్టర్ ప్లాన్ కు రూపకల్పన చేశారని ఎమ్మెల్యే తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పనులు నత్త నడకన సాగాయని విమర్శించారు. భావితరాలకు అనుగుణంగా గ్రీన్ పార్కులు, చిల్డ్రన్ పార్కులు, ఫైవ్ స్టార్ హోటల్స్, వ్యక్తిగత కాటేజీలు, ఆధ్యాత్మిక సదుపాయాలు మాస్టర్ ప్లాన్ లో ఉండేలా చూడాలని సూచించారు. అవసరమైతే దాతల సహకారం తీసుకుంటా మన్నారు. మాస్టర్ ప్లాన్ డిపిఆర్ సిద్ధం చేసిన తర్వాత ముఖ్యమంత్రి తో పాటు దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి, తుది నిర్ణయం తీసుకొని, అతి త్వరలో మాస్టర్ ప్లాన్ అమలు చేసేలా కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్ వి ఎస్ మూర్తి, ద్రోణ సంస్థ ప్రతినిధి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

టిసిఎల్ జెర్సీల ఆవిష్కరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి టీచర్స్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తారు. ఈ సంవత్సరం 19 మండలాల జట్లతో అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఈనెల 25వ తేదీ నుండి 28 వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తారు. ఈ క్రీడా పోటీలకు సంబంధించి టీమ్‌ల జెర్సీలను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ 19 రకాల కలర్ ఫుల్ జెర్సీస్ ఉపాధ్యాయులకు అందించి, ఈ టిసిఎల్ టోర్నమెంట్ నిర్వహిస్తు న్నందుకు ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్‌ని అభినందించారు. గూడూరులో ఆరు సంవత్స రాలుగా ఈ టీచర్స్ క్రికెట్ లీగ్ నిర్వహించడం అభినందనీ యమన్నారు. అనంతరం ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ 2019లో ప్రారంభించిన టిసిఎల్ టోర్నమెంట్ ఆరు సంవత్స రాలుగా ఉపాధ్యాయులు అందరి సహకారంతో నేడు 19 జట్లతో 19 మండలాల కెప్టెన్లు, క్రీడాకారులు ఘనంగా నిర్వహించ నున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ కరిముల్లా, మురళి సింగ్, బాబర్, పిఈటి భాస్కర్ మనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు చిల్లకూరు శేషమ్మ మున్సిపల్ పాఠశాలలో బుజ్జమ్మ సేవా ట్రస్ట్ నిర్వాహకుడు రత్నం ఆధ్వర్యంలో చెన్నై కేవీపీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్, మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన వారిని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి మెగా మెడికల్ క్యాంపులు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి బ్లడ్ బ్యాంకుకు అందించి ఆపదలో ఉన్న రోగులను రక్షిస్తామని తెలిపారు. ఖరీదైన వైద్య పరీక్షలు ఈ క్యాంపులో ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి క్యాంపులను మరిన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు ముందుకు రావాలని సూచించారు. వారికి సదుపాయాలు గూడూరు మున్సిపల్ శాఖ అధికారులు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కిరణ్ కుమార్ , తానంకి నానాజీ , భాస్కర్ రెడ్డి , సర్వోత్తమ్ రెడ్డి , రోహిం నరసింహులు ట్రస్ట్ నిర్వాహకుడు రత్నం కెవిటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు వివేకానందన్ , ఆస్పత్రి ఛైర్మన్ సెందిమిన్ , వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం న్యూస్

కారును ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: కారును ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం ఏర్పేడు మండలంలో చోటు చేసుకుంది. ఏర్పేడు మండలంలో సీతారాంపేట ఎఫ్‌సిఐ (జగదీష్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్) వద్దప్ల ఓవర్లపై శ్రీకాళహస్తి మండలం చల్లపాలెం గ్రామానికి చెందిన వంకాయలపాటి హర్షవర్ధన్ వాహనంలో వెళుతూ కారును ఢీకొని మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PUTTUR
I.P.No.15 of 2023

Between:
B. Prakash ....Petitioner/Debtor
And:
G. Chiranjeevi Reddy and others ....Respondents/Creditors

Notice To Respondent No.15

To,
P. Bhaskar S/o P. Venkateswarulu residing at Moolur Village, Pillari Kuppam Post, S.R.Puram Mandal, Chittoor District, Pincode-517167, Cell No. 9449126911.
Sir,
Please take notice that the above case i.e., I.P.No. 15 of 2023 is posted to 23-08-2024 for your appearance. You are therefore directed by the above said Hon'ble Court to attend on 23-08-2024 at 10:30A.M and represent the matter either in person (or) through your advocate. Failing which the matter will be decided exparte.
By order of the Court.
Sri R. Abishek Reddy, B.A., L.L.B.,
Advocate-Tirupati, 7396505701.

In the Court of the Principal Civil Judge, (Junior Division) Srikalahasti
O.S.No.42/2023
Thummagunta Narasimhulu Naidu ....Plaintiff
And
1. Thummagunta Vidyadara Chowdary and 4 others ....Defendants

Summons to the defendants No. 3 and 5

(D3) Thummagunta Rajeswari, W/o M. Venkateswarlu, residing at Kobaka Village, Yerpedu Mandal, Tirupati District.
(D5) Thummagunta Umakanth, S/o T. Bhakthavatchala Naidu residing at Door No.7, Midhila Colony, Medchal Malkajgiri District.
Where as the above named palintiff has filed the above case against you for division of the suit schedule property. As per the directions of the Hon'ble Court the same is intimating to you through paper publication. The above case is posted on 29-08-2024 for your appearance. Hence you are present on that date at about 10.30 Am before the said court either in person or through your counsel failling which the case will be decided as exparte in your absence.
P. Dasaradha Rami Reddy,
P. Bhaskar,
P. Ayyappa,
Advocates / Srikalahasti.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S NO : 187/2012
గండవరపు వెంకట రామమోహన్ ...... వాది
మరియు
గండవరపు శ్రీనివాసరావు మరియు ఇతరులు ... ప్రతివాదులు

ప్రతివాది :14
To
ఒరుగంటి సులోచన రాణి భర్త ప్రకాష్, పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, దొడ్డాపురం వీధి, తిరుపతి - 517501,తిరుపతి జిల్లా.
పై నంబరు దావా గురించి నీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని తేది 09-09-2024 న ఉదయం 10.30 గం.లకు కోర్టు వారి ఎదుట హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.
అద్దంకి వి.వీరనారాయణ
తేది : 17-08-2024 B.A,.B.L
వాది తరపు అడ్వకేటు
అద్దంకి

మాట్లాడుతున్న బాధితురాలి కుమార్తెలు

పొలంపై దౌర్జన్యాన్ని నివారించండి

బాధితుల అభ్యర్థన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తాము 1988లో ఎర్రావారిపాలెం మండలం ఎనమలవారిపల్లికి చెందిన రఘునాథరెడ్డి వద్ద నుండి 3ఎ.76 సెంట్ల భూమిని కొనుగోలు చేశామని, ఇప్పుడు అతని కుమారుడు విజయ్ కుమార్‌రెడ్డి తాము కొన్న పొలాన్ని ఎలాగైనా సొంతం చేసుకోవాలని ఆదివారం తమ తల్లి సరస్వతమ్మను దౌర్జన్యంతో బలంగా తోసి వేయడంతో ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని అతని దౌర్జన్యాన్ని నివారించాలని సరస్వతమ్మ కుమార్తెలు మధురవాణి, రెడ్డెమ్మలు అభ్యర్థించారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము రఘునాథరెడ్డి నుండి కొనుగోలు చేసిన పొలాన్ని సొంతం చేసుకోవాలని తరచూ గొడవలకు దిగుతూ విద్యుత్ పరికరాలను లాక్కెళుతున్నాడని, ఇతని ఆగడాలపై పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సరస్వతమ్మ అల్లుడు విశ్వనాథ్ పాల్గొన్నారు.

బండి కుంభాన్ని తీసుకెళుతున్న దృశ్యం

వైభవంగా బండి కుంభాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం : మండలంలోని యన్‌ఆర్ కమ్మపల్లిలో ద్రౌపది సమేత ధర్మరాజుల మహాభారత ఉత్సవాలలో ఆదివారం బండి కుంభాలు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మహాభారత పరిధిలోని గ్రామాలలో ఎడ్ల బండ్లకు రంగులు పూసి రంగు కాగితాలు, బెలూన్సు, పచ్చని మామిడి తోరణాలతో అలంకరించి కోడిగిత్తల (ఎద్దులను) కొమ్ములకు రంగులు పూసి, చెక్కపలకలు, పుష్పాలతో విశేషంగా అలంకరించారు. భీముని పాత్ర పోషించిన వ్యక్తి ఎద్దుల బండిలో ఎక్కి ఊరేగింపుగా గ్రామాల్లోకి ప్రవేశించారు. గ్రామాల్లో మహిళలు అన్న ప్రసాదాలను సేకరించి ఎద్దుల బండిలో డప్పులు వాయించుకుంటూ, బాణాసంచాలు పేలుస్తూ ద్రౌపది సమేత ధర్మరాజుల దేవాలయం ఆవరణానికి అన్ని తీసుకొచ్చారు. అనంతరం అన్న ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేసి బండి కుంభాలు కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు, భక్తులు నిర్వహించారు.

ఆలయ ఛైర్మన్ పదవి బహుజనులకు కేటాయించాలి: బిఎస్‌పి

మాట్లాడుతున్న బిఎస్‌పి నాయకులు మీజూరు మాధవ్

ప్రజాశక్తి -కోట : చిల్లకూరు మండలం శ్రీ కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం ఛైర్మన్ పదవి బహుజనులకు కేటాయించాలని బీఎస్పీ సీనియర్ నాయకులు మీజూరు మాధవ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఇప్పటి వరకూ కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం ఛైర్మన్ పదవి అగ్రవర్ణాలకు చెందిన వారికే కేటాయిస్తున్నారని, కానీ ప్రస్తుతం బహుజనులను గుర్తించి ఛైర్మన్ పదవి కేటాయించాలన్నారు. గూడూరు నియోజకవర్గం పరిధిలోని శ్రీ కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం ఛైర్మన్ పదవిలో రాజకీయాలకు తావులేకుండా కూటమి ప్రభుత్వం సమయస్ఫూర్తితో నిర్ణయం తీసుకుని పదవిని అగ్రవర్ణాలకు కాకుండా బహుజనులకు కేటాయిస్తే కూటమి ప్రభుత్వ పరిపాలన సక్రమంగా ఉంటుందని ప్రజలు భావిస్తారని ఈ సందర్భంగా బిఎస్‌పి సీనియర్ నాయకులు మీజూరు మాధవ్ తెలిపారు.

ఎస్ఐని కలిసిన వెంకటకృష్ణారెడ్డి

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని స్థానిక పోలీసు స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పవన్ ను ఆదివారం సీనియర్ టీడీపీ నాయకులు, కోట మండలం ఉపాధ్యక్షుడు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం కాసేపు మండలంలోని పలు విషయాలుపై చర్చించారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే తమ దృష్టికి తీసుకు రావాలని ఎస్ఐ పవన్ పల్లెమల్లు. వెంకటకృష్ణా రెడ్డికి తెలిపారు.

నాణ్యతలేని బంగారం విక్రయం

- కోట్లు దోచుకుంటున్న వ్యాపారులు
- రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి పోతు గుంట విజయబాబు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని బంగారు వ్యాపారులు నాణ్యతలేని బంగారాన్ని విక్రయిస్తూ కోట్లాది రూపాయలు దోచుకుని ప్రజలను మోసం చేస్తున్నారని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి పోతుగుంట విజయబాబు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుత్తూరు పట్టణంలోని ఒకరిద్దరు బంగారు వ్యాపారులు తప్ప మిగిలిన వ్యాపారులు 916 కేడియం బంగారం, 22 క్యారెట్ల బంగారం అమ్మడం లేదని తెలిపారు. బంగారం విక్రయించేటప్పుడు ఒక గ్రాము బంగారానికి 7 వేలు రూపాయలు తీసుకుంటున్నారన్నారు. అదే బంగారాన్ని తిరుపతిలో విక్రయించాలని చూస్తే 30 శాతం తక్కువకు అంటే ప్రతి గ్రామం బంగారంపై 4,500 రూపాయలు తక్కువకు తీసుకుంటున్నారని తెలిపారు. దీంతో బంగారు కొనుగోలు దారులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇలా బంగారం విక్రయించడం వల్ల ఇప్పటికే పుత్తూరు పట్టణంలోని బంగారు వ్యాపారస్తులు నాణ్యత లేని బంగారం విక్రయిస్తున్నారని తెలిపారు. అందువల్ల బంగారం కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరూ అయా బంగారు దుకాణాలకు వెళ్లి తమకు జరిగిన అన్యాయాన్ని

మాట్లాడుతున్న రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి విజయబాబు

తెలిపి నాణ్యమైన బంగారం అడిగి తీసుకోవాలని సూచించారు. అందుకు బంగారు వ్యాపారస్తులు ఎదురు తిరిగితే తన వద్దకు వస్తే వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వ్యాపారస్తులు నాణ్యతలేని బంగారం విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకునేలా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రతి బంగారు ఆభరణాలు కొనాలనుకునే వారు తమకు 916 కేడియం బంగారం మాత్రమే కావాలని కచ్చితంగా చెప్పి మరీ బంగారం కొనుగోలు చేయాలని సూచిం చారు. నాణ్యత లేని బంగారం విక్రయించడం మంచిది కాదని హితవు పలికారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బంగారు కొనుగోలుదారులకు న్యాయం చేస్తామని తెలిపారు.

'సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయం'

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గత మూడు సంవత్సరాలుగా సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సి ఆర్ రెడ్డి ఆసరా పథకం నిర్వహించేందుకు డాక్టర్ సి ఆర్ రెడ్డి కుటుంబ సభ్యులు అందిస్తున్న సహకారం స్ఫూర్తి దాయకమని రోటరీ క్లబ్ వెస్ట్ మాజీ అధ్యక్షుడు సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యుడు సనత్ కుమార్ రెడ్డి అన్నారు .గూడూరు పట్టణ పరిధిలోని రెడ్డి కమ్యూనిటీలో ఉన్న పలు పేద కుటుంబాలను సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం గుర్తించి వారికి ప్రతినెల మూడవ ఆదివారం సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సిఆర్ రెడ్డి ఆసరా ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ నిర్వహించారు. ఈ క్రమంలో గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ లో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు.

ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి ప్రసాద్‌గౌడ్‌కు లేదు: టిడిపి

ప్రజాశక్తి -కోట : స్వచ్ఛందంగా ప్రజల ద్వారా ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించుకున్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ను విమర్శించే స్థాయి పంచాయతీ ఉప సర్పంచ్ ఉప్పల ప్రసాద్ గౌడ్‌కు లేదని తిరుమూరు మురళి పేర్కొన్నారు. కోట మండలంలోని గోవిందపల్లి పాలెం గ్రామంలో ఎస్ఎమ్ సి ఎన్నికలను కోరం లేదని రెండవ సారి వాయిదా వేశారని కోట ఎంఈఓ దారా మస్తానయ్య తెలిపారు. అనంతరం టిడిపి కోట మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి మాట్లాడుతూ పిల్లలు తల్లి దండ్రులను భయభ్రాంతులకు గురి చేయకుండా విద్యా కమిటీ ఎన్నికలను సజావుగా జరిగేలా చూడాలని వైసీపీ నాయకులకు తెలిపారు. అంతే కాకుండా పలు విషయాలపై తిరుమూరు మురళి వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో టీడీపి గూడూరు నియోజకవర్గం టిఎన్‌టియుసి అధ్యక్షులు వాటంబేటీ చెంగల్ రావు, సల్ల సురేష్, అట్ల మురళి, అభి బిల్ సాహెబ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఎంసి ఎన్నికల్లో జోక్యం సరికాదు : ఉప సర్పంచ్

ప్రజాశక్తి -కోట : కోట మండలం కొత్తపట్నం పంచాయతీలోని గోవిందపల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఎంసి ఎన్నికల విషయంలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ జోక్యం చేసుకోవడం సరైన పద్ధతి కాదని కొత్తపట్నం పంచాయతీ ఉప సర్పంచ్ ఉప్పల ప్రసాద్ గౌడ్ అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో గూడూరు ఎమ్మెల్యేగా మిమ్మల్ని ఎన్నుకున్నారని, ఇటువంటి పాఠశాలలకు సంబంధించిన ఎన్నికల విషయంలో జోక్యం చేసుకోవడం సరైన పద్ధతి కాదని తెలిపారు. కొత్తపట్నం పంచాయతీకి చెందిన వర్గం వారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికలకు హాజరు కాకుండా చేశారన్నారు. ఇప్పటికైనా స్పందించి ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహిం చాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఘనంగా అగ్నిగుండ ప్రవేశం

ప్రజాశక్తి - ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : స్థానిక ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకి కల్పవ' వాహనం. పరోటా విశ్వబ్రాహ్మణ సంఘం స్వర్ణకారుల సంఘం, ఉభయ దారులు ఉదయం 10 గంటలకు ఉత్సవ రజక సంఘం ఆధ్వర్యంలో ప్రకాష్, ద్రౌపదిదేవి సమేత ధర్మరాజులు స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖులు క్షత్రియ సంఘం శల్య వైద్య మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ సూరత్ రాజు ప్రతాప్ రాజు అమ్మవారి ఆలయ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, సాలువాకు కిష్టప్ప మొదలి, బిసిఆర్ యుగంధర్ పట్టణ, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలోని అనుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-2003 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం ఆనందోత్సా హాల మధ్య సాగింది. అనుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి ఉత్తీర్ణులై అనంతరం ఉన్నత చదువులను అభ్యసించి స్థిరపడిన పూర్వపు విద్యార్థులు అందరూ పాఠశాలలో కలుసు కుని ఒకరినొకరు ఆప్యాయం గా పలకరించుకుని యోగక్షేమా లను అడిగి తెలుసు కున్నారు. ఈ పూర్వపు విద్యార్థులలో చాలా మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగాలు, వ్యాపా రాలలో స్థిరపడ్డారు. ఈ బ్యాచ్ లో మొత్తం 20 మంది విద్యార్థులు పదవ తరగతి చదివారు. మీరందరూ వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డారు. వీరందరికీ సమాచారం ఇవ్వడంతో కుటుంబ సమేతం గా అందరూ ఈ అపూర్వ కలయికకు హాజరయ్యా రు. మధ్యాహ్నం విందు భోజనా లు ఏర్పాటు చేసుకుని సంతోషంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్య నేర్పిన గురువులు ఈ కార్యక్రమానికి హాజ రయ్యారు. గురువులకు పూర్వపు విద్యార్థులు దుశ్శాలువా, పూలమాలతో

సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అనుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీ మోహన్, బాలాజి, గురు సుబ్రహ్మణ్యం, సుమతి, సుబ్బలక్ష్మి, పూర్వపు విద్యార్థులు పందికుంట పురుషోత్తం రెడ్డి, బండి జైపాల్ రెడ్డి, ముక్కణం నాగార్జున, గాయత్రి, హంస, గజ్జలు ముని ప్రసాద్, బి రమణమ్మ, ఎద్దుల ఢిల్లీ రాణి, తాతిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పా ల్గొన్నారు.

గురువులకు సన్మానం

తిరుపతి డెస్క్: ఏర్పేడు జిల్లా పరిషత్ హైస్కూలులో 10వ తరగతి 2002-03, పూర్వ విద్యార్థుల గెట్ టు గెదర్ ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు రాఘవయ్య అధ్యాపకులు, వన జాక్షి, నాగరాజు, సుందరమ్మ, భువనేశ్వరి, వర్మ, మూర్తి, వరలక్ష్మి, గౌస్, వాసు, సుధాకర్, దశరథ రామిరెడ్డి, ప్రసాద్, నారాయణ, వార్డెన్ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పేడులో పూర్వ విద్యార్థుల సమావేశం

యర్రావారిపాలెం ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ ఎర్రుస్వామి

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: యర్రావారి పాలెం మండల పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ డి ఎర్రుస్వామి ఆదివారం ఉద్యోగ బాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలకు శాంతి భద్రత లకు భంగం కలిగించ కుండా రక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు. మండలం లో ఎవరైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. సారాయి, ఇసుక అక్రమ రవాణా, గంజాయి, ఎర్ర చందనం లాంటి వాటికి ఎవరైనా పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చ రించారు.

దోషులను కఠినంగా శిక్షించాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : కలకత్తాలో మహిళా డాక్టర్‌పై హత్యాచార ఘట నలో దోషులను కఠినం గా శిక్షించా లని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూఈ ఘటనను టిడిపి తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. డాక్టర్లకు టిడిపి పూర్తి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా డాక్టర్లకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నానాజీ, నెలబల్లి భాస్కర్ రెడ్డి, కిరణ్ కుమార్ , చెంచు రామయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

దివ్యారామంలో ఎంఎల్ఎ ఆరణి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఆదివారం ఉదయం 6 గంటలకు తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అలిపిరి రోడ్డు నందలి దివ్యారామం పార్క్ కు ప్రజలతో మమేకమైందుకు వాకింగ్ చేస్తూ నియోజకవర్గ సమస్యలను అడిగి తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తరువాత నడక వల్ల ఆరోగ్యం బాగుంటుందని, చక్కటి వ్యాయామాలను చేస్తూ తిరుపతి ప్రజలు అందరు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన నాయకులు ఆర్కాట్ కష్ణప్రసాద్, తమ్మినేని వెంకటేశ్వర్లు, రవీంద్ర తదితర వాకర్స్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ హోంగార్డు సస్పెన్షన్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : అవినీతిని సహించేది లేదని, అవినీతికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష తప్పదని ఎస్పీ సుబ్బారాయుడు హెచ్చరించారు. పోలీసు వ్యవస్థకు ప్రతిష్టంగా నిలవాల్సిన సిబ్బంది అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ట్రాఫిక్ హోమ్ గార్డ్ శ్రీనివాసులును జిల్లా ఎస్పీ సస్పెండ్ చేశారు. తిరుపతి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ నెంబర్ 92 శ్రీనివాసులు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై, అనధికారంగా, అక్రమ జరిమానా విధిస్తూ తానే నేరుగా అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు అందింది. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేసి సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ ఒక్కటే కాదని, అవసరమైతే ఇంకా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

ప్రకృతి వ్యవసాయ పంటలను సందర్శించిన విదేశీ బృందం

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలో రైతుల సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పంటలను విదేశీ, వివిధ రాష్ట్రాల టీం సభ్యులు ఆదివారం పరిశీలించారు. మండలంలోని సి రామాపురం, కుప్పం బాదూరు, పులమనాయుడు కండ్రిగ, సి కాలే పల్లి యూనిట్ల పరిధిలోని వ్యవసాయ క్షేత్రాలను యూకే నుంచి బర్మింగ్ దీవఎం యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ ఫారెన్స్ సర్జన్, బీహార్ నుంచి ప్రొఫెసర్ నిశాంత్ సింగ్, వెస్ట్ బెంగాల్ నుంచి ప్రొఫెసర్ రే, తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖ డిపిఎం షణ్ముగం తో పాటు కలిసి ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేస్తున్న పంటలను సందర్శించారు. ఇందులో భాగంగానే ఏటీఎం, ఏ గ్రేడ్, సూర్య మండలం, పీఎండి ఎస్, పెరటి తోటలతో పాటు వరి పంటలను సందర్శించి, పంటలు సాగు చేసే విధానం, పెట్టుబడులు, పంట దిగుబడిపై పలువురు రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. సి కాలే పల్లెలో రైతులు స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రకృతి వ్యవసాయ శాఖ మండల అన్ని క్యాడర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపిఎం షణ్ముగం మాట్లాడుతూ ఏపీ సీఎన్ఎఫ్, ఆర్‌వైఎస్ఎస్ ప్రాజెక్టు ద్వారా మండలంలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాన్ని సందర్శించి వారి రాష్ట్రాల్లో అమలు పరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, స్టేట్ సీనియర్ టి యల్ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ కన్సల్టెంట్ సురేంద్ర రెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఎంటీలు, యూనిట్ ఇన్‌ఛార్జులు, ఐసిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు కఠిన చట్టాలు తేవాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దేశ వ్యాప్తంగా మహిళల రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్చలు జరిపి కఠిన చట్టాలను తీసుకొచ్చి మహిళలకు రక్షణ, ఉద్యోగ భద్రతను కల్పించాలని మంగళంలో కలకత్తా ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ మౌనిక ఘటనలో న్యాయం చేయాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీని ఆదివారం నిర్వహించారు. స్థానిక టిడిపి యువ నాయకులు మంగళం నాని ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కొవ్వొత్తుల ర్యాలీకి స్థానిక మహిళలు, యువతులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఉపాధ్యాయురాలు పూజ మాట్లాడుతూ నూతన చట్టాలు అందుబాటులోకి తీసుకు వస్తున్న మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉండడం శోచనీయమన్నారు. మహిళల భద్రత కోసం పటిష్టమైన చట్టాలను తీసుకువచ్చి అమలు చేసి, మన దేశ సంప్రదాయాలను భావి భారత పౌరులకు నేర్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజయ, ఆదిలక్ష్మి, హాసిని, నవీన్, వినోద్, సాయి పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చిన్న పిల్లల చికిత్సపై అవగాహన

ప్రజాశక్తి తిరుపతి సిటీ : ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి , చిన్న పిల్లల విభాగంలో అత్యవసర సమయాలలో చిన్న పిల్లలకు అందించవలసిన చికిత్స పై చిన్నపిల్లల వైద్యులకు , వైద్య విద్యార్థులకు , సిబ్బందికి అవగాహనను చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ చిన్నపిల్లల నిపుణులు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి వారి అనుభవాలు తెలపడమే ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. చిన్నపిల్లల నిపుణులు రాష్ట్రానికి , కొట్టాయం నుండి ఈరోజు ఎస్వీ వైద్య కళాశాలకు విచ్చేసిన డాక్టర్ బాలచందర్, అత్యవసర సమయాల్లో చిన్న పిల్లలకు ఇచ్చే వైద్యం పై తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి కూలంకషంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వివరించారు. కర్నాటక చిక్కబల్లాపూర్ నుండి డాక్టర్ వెంకటాచలపతి, లక్నో నుండి డాక్టర్ ఘనశ్యామ్ చౌదరి, హిందూపూర్ నుండి డాక్టర్ కేశవులు అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగ ప్రొఫెసర్ డాక్టర్ కిరీటి, డాక్టర్ అంజన్ కుమార్, అసిస్టెంట్లు అసోసియేట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణకు త్వరలో టీకా : ఎంఎల్ఎ

ప్రజాశక్తి -తిరుపతిటౌన్: క్యాన్సర్ అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభిం చారు. ఆదివారం ఉదయం అన్నమ య్య సర్కిల్ నుంచి యూత్ హాస్టల్ వరకు ర్యాలీ సాగింది. ఈ ర్యాలీని కమ్యూనిటీ ప్యారమేడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించింది. క్యాన్సర్ టెస్ట్ లు తరుచూ ప్రజలు చేయించు కోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. వ్యక్తిగత శుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు ముఖ్యంగా యువత మద్య పానానికి, ధూమపానానికి, గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగంకు ప్రజలు దూరంగా ఉండాలని ఆయన కోరారు. క్యాన్సర్ నివారణకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం త్వరలో టీకాను తీసుకు వస్తుందని ఆయన చెప్పారు. క్యాన్సర్ పట్ల ప్రజలు అవగాహన పెంచు కోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర బిజేపి అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. క్యాన్సర్ వచ్చినా మనో ధైర్యంతో ఎదుర్కొని ఆ మహమ్మరిని జయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

గృహమే స్వర్గసీమ.. సుమంత్ హోమ్స్ చిరునామా

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: గృహమే స్వర్గసీమ అన్నాడో మహాకవి. దానికి చిరునామాగా నిలుస్తోంది సుమంత్ హోమ్స్. మధ్య తరగతి ప్రజలు సొంతింటి కలను నెరవేర్చేందుకు అన్ని రకాల సదుపాయాలతో, సరసమైన ధరలతో సొంతింటిని సాకారం చేసు కునేందుకు సుమంత్ హోమ్స్ నిత్యం కృషి చేస్తుందని ఆ సంస్థ అధినేత కట్టా మనోహర్ తెలిపారు. తిరుపతి–రేణిగుంట రోడ్డులోని ఆటోనగర్ సమీపంలో, బ్యాంక్ ఆఫ్ బరోడాకు ఎదురుగా, నూతనంగా నిర్మిస్తున్న సిరినే విలాస్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ప్రజల ప్రతి ఆసక్తి, ప్రాధాన్యతను అందించడం, విశ్రాంతి కార్యకలాపాల హద్దుల్లేని రాజ్యాన్ని ప్రదర్శించడం అవసరమన్నారు. మా విల్లాస్‌లో ఈ సౌకర్యాలు మెండుగా ఉంటాయన్నారు. క్రీడా సౌకర్యాలతో చురుకైన జీవనశైలిని ఆలింగనం చేసుకోండి.. ఆరు బయట వినోదం కోసం విశాలమైన పచ్చిక బయళ్లు, చైతన్యం నింపే స్ట్రోల్స్‌ను ఆహ్వానించే సుందరమైన వాకింగ్ ట్రాక్‌లు. ఇండోర్ ఎంటర్‌టైన్ మెంట్ కోసం, టేబుల్ టెన్నిస్ నుండి బిలియర్డ్స్ వరకు వివిధ రకాల ఆటలలో మునిగి తేలడం, విశ్రాంతి ఆనందానికి అంతులేని అవకాశాలను అందించేలా కృషి చేస్తున్నామన్నారు. విశ్వాసం, అచంచలమైన నిబద్ధత, ఒక దశాబ్దం లోతైన డొమైన్ నైపుణ్యం, మీ జీవితానికి బలమైన పునాదిని నిర్మించడం తిరుపతి రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో విజనరీ అప్రోచ్ వారి నైపుణ్యం, ఉత్సాహం రెండింటినీ ప్రతిబింబించేలా తీర్చిదిద్దు తున్నామన్నారు. ప్రాపర్టీస్ నమ్మకం, కస్టమర్ సంతృప్తి ఆధారంగా ఆశించదగిన ఖ్యాతిని పొందాయి. నమ్మశక్యం కాని నివాస స్థలాల నుండి కమర్షియల్ కాంప్లెక్స్‌ల వరకు, అసాధారణమైన నాణ్యతను అందించడానికి మా అంకితభావం అనేక మంది వినియోగదారుల విశ్వాసాన్ని పొందింది.. ఇదే వినియోగదారుల సంఖ్యను పెంచుతోంది.. హోలిసిటీ, రిలాక్స్, సంతోషించు, విశ్రాంతి పొందండి, ప్రశాంతత, విశ్రాంతి సారాంశాన్ని వినియోగదారులు అనుభవించాలని సూచించారు. అద్భుతమైన ల్యాండ్‌స్కేపింగ్‌తో సజావుగా మిళితమై ఉన్న నిష్కళంకమైన ఆర్కిటెక్చర్ అద్భుతమైన ఫ్రంట్ వ్యూతో మంత్రముగ్ధులయ్యేలా సిద్ధం చేసుకోండి. గ్రాండ్ ఎంట్రన్స్ నుండి కళ్లకు విజువల్ ఫీస్ట్‌ను రూపొందించడం ద్వారా నిశితంగా రూపొందించబడిన ముఖభాగం వరకు, ప్రతి వివరాలు ఆనందాన్ని కలిగించడానికి, స్ఫూర్తినిచ్చేలా రూపొందించబడ్డాయని తెలిపారు. సొంతింటి అభిరుచిగల ప్రతి ఒకరి అంచనాలకు తగ్గట్టుగా విల్లాస్‌లు నిర్మిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 8220637727, 7680999899 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

న్యూ విలాస్ ప్రత్యేకతలు..

- 24/7 సెక్యూరిటీ
- గేటెడ్ కమ్యూనిటీ
- 90 ప్లాట్స్
- లగ్జరీ క్లబ్ హౌస్
- అవుట్ డోర్ అమేనిటీస్
- ఇండోర్ డోర్ అమెనిటీస్
- లగ్జరీ స్విమ్మింగ్ పూల్
- ప్రీమియం స్పెసిఫికేషన్
- సోలార్ పవర్‌తో కూడిన పెన్సింగ్
- చిన్నపిల్లలకు ప్రత్యేకంగా క్రీడా ప్రాంతం
- వాకింగ్ ట్రాక్
- ఆకర్షణీయమైన మొక్కలతో కూడిన బృందావనం

ప్రాజెక్ట్ లక్షణాలు

- 100 శాతం వాస్తు
- సురక్షిత గేటెడ్ కమ్యూనిటీ
- భూగర్భ విద్యుత్తు
- పవర్ బ్యాకప్ ప్రొవిజన్
- ఎలక్ట్రిసిటీ పోల్స్ డిజైనర్
- సిసి కెమెరా సర్వైలెన్స్ సిస్టమ్
- అధునాతన భద్రతా వ్యవస్థ
- ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ పాయింట్లు
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సోలార్ సెక్యూరిటీ సిస్టమ్
- రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్
- చెట్లతో కప్పబడిన అవెన్యూ ప్లాంటేషన్
- శుద్ధి చేసిన నీటి సరఫరా
- ప్రెజర్ పంపులు
- 24 గంటలు అంతరాయం లేని నీటి సరఫరా

పెద్దతయ్యూరులో గీత జ్ఞాన యజ్ఞం

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని పెద్దతయ్యూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన సామూహిక గీతా జ్ఞాన యజ్ఞం ప్రజలును ఆకట్టుకుంది. రాధా కృష్ణ భజన మందిరం మండల పూజలో భాగంగా గత తొమ్మిది రోజులుగా ఆచార్యులు సుధాకర్ గీతా పారాయణం చేసి ఆదివారం తన బృందం బెంగుళూరు కృష్ణస్వామి, సోమనాథ్ రెడ్డిలతో గ్రామస్తులతో కలిసి యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో నరసింహచారి, చెన్నకేశవరెడ్డి, నటరాజ ఆచారి, చిరంజీవి నాయుడులు పాల్గొన్నారు.

చలువ పందిళ్ల ఏర్పాటు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: రాబోవు వినాయక చవితి పుష్కరించుకుని మండలంలోని పలు ప్రాంతాల్లో బొజ్జ గణపయ్య ప్రతిమను ఉంచడానికి చలవ పందిళ్ళు ఏర్పాటు చేస్తున్నారు. ప్రప్రథమంగా వినాయకుని పూజించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో వినాయక స్వామి మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. యువత ఉత్సాహం చూపించి పందిళ్లను ఏర్పాటు చేయడంలో చురుకుగా పాల్గొంటున్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-రామకుప్పం: స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. కుప్పం పిఈఎస్ మెడికల్ ఆసుపత్రి వారు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన 120మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో అధిక కంటి శుక్లము ఉన్నవారు 35మందిని గుర్తించి ఆపరేషన్ల కొరకు కుప్పం పిఈఎస్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. రోగులందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిఈఎస్ పిఆర్ఎ వెంకటేష్, వైద్యులు హర్షిత ,పుష్పక్, శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రమణ్య స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లీకేజీని అరికట్టారా.!

ప్రజాశక్తి-విజయపురం : మండలంలోని మంగళం పంచాయతీ ట్యాంక్ నుంచి తాగునీరు సరఫరా చేసే పైప్లైన్ మరమత్తుకు గురై నీరు వృథాగా పోతోంది. ఈ విషయం అధికారులకు తెలిసిన పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని స్థానిక గ్రామస్తులు మండిపడుతున్నారు. ఓవర్ హెడ్ ట్యాంకు కింద తాగునీరు లీకై బురదమయంగా మారింది. ఆ నీరు తిరిగి ఆ పైపులో చేరి తాగు నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారులకు చెప్పినా ఏమాత్రం పట్టించుకోలేదని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. గత నెల రోజులుగా మురికి నీరు తప్ప మంచినీరు రావడంలేదని విరేచనాలు వాంతులు వంటి లక్షణాలు రాకముందే అధికారులు లీకేజీని అరికట్టి పరిశుభ్రమైన తాగునీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్త్రీ నిధి.. స్వయం ఉపాధికి వారధి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకున్న సమాఖ్యలో స్త్రీ నిధి పొదుపునకు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాండ్ పేరిట కొంత డబ్బులు అందిస్తుంది. ఇలా గ్రామ సమాఖ్యల వద్ద ఉన్న స్త్రీ నిధి డబ్బులను సంఘంలోని సభ్యులు అవసరాల కోసం వడ్డీతో సహా సభ్యులు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఇలా తీసుకొనే ఋణాలకు గత ప్రభుత్వంలో ఒక్కో సభ్యురాలు రూ.10 వేలకు మించి తీసుకోరాదనే నిబంధన ఉండేది. అది కూడా సంఘంలోని సభ్యుల ఆమోదం మేరకు సమాఖ్య లీడర్లు స్త్రీ నిధి డబ్బులు ఎంత ఇవ్వాలని నిర్ణయిస్తారు. ఈ నిబంధనల మేరకు స్త్రీ నిధి ద్వారా ఋణం పొందడం ఇబ్బందిగా ఉండేది. అయితే ప్రభుత్వం ఉమ్మడి కూటమి ప్రభుత్వం స్త్రీ నిధి విషయంలో కొంత వెసులు బాటు కల్పించింది. రుణ పరిమితి రూ.10 వేల నుంచి రూ.5లక్షల వరకు తీసుకొచ్చింది. జిల్లాలో బ్యాంకు ద్వారా తీసుకున్న ఋణాలను సకాలం చెల్లించే స్వయం సహాయ సంఘాల మహిళలు ఆర్థిక చేయూత పొందేలా స్త్రీ నిధి ఋణాలు ఇవ్వనున్నారు. జిల్లాలో 60.440 సంఘాలు స్త్రీ నిధిద్వారు ఋణాలు తీసుకొనే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు స్త్రీ నిధి ఋణాల విషయంలో కొత్త ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పుల మార్గదర్శకాలు ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి సంస్థకు అందిన్నట్లు చెబుతున్నారు. విసృతం జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు స్త్రీ నిధిలో తీసుకొచ్చిన మార్పులపై డిఆర్డిఏ అవగాహన కల్పించనుంది. ముందుగా కొత్త మార్గదర్శలను జిల్లా సమాఖ్యలో చర్చించనున్నారు.

గ్రేడ్‌ల వారిగా రుణాలు

గ్రామ సమాఖ్య సంఘ సభ్యులకు రుణాలను క్షేత్రస్థాయిలో గ్రామ సంఘ సహాయకులు వివోఏ అన్‌లైన్‌లో మంజురు చేస్తారు. ప్రతి గ్రామంలో ఉన్న

సంఘాలను ఏ, బి, సీ గ్రేడ్స్‌కా నిర్ణయించనున్నారు. ఇలా విభజించిన గ్రేడ్లకు వారి బ్యాంకు ఖాతాల్లో ఉన్న పొదుపు, బ్యాంకులో తీసుకున్న ఋణాలు తిరిగి చెల్లింపులు పరిశీలించి ఏ గ్రేడ్ గ్రూపులకు రూ.75 లక్షలు, బి గ్రేడ్‌కు రూ.65లక్షలు, సీ గ్రేడ్‌కు రూ.55లక్షలు, డి గ్రేడ్ గ్రూపులకు రూ.45 లక్షలు అందించనున్నారు.

ఇలా స్త్రీ నిధి ద్వారా పొందిన ఋణాలను చిరు వ్యాపారం, పాడి వ్యాపారం, వ్యవసాయ ఉత్పత్తుల

స్త్రీ నిధి పెంపు.. మహిళా సంఘాల్లో ఆనందం

విక్రయం వంటి స్వయం ఉపాధి అవకాశాలను పెపొందించుకోవాల్సి ఉంటంది. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు స్త్రీ నిధి ద్వారా తక్కువ వడ్డీతో అందిచే రుణాన్ని ఉపయోగించుకోవాలి. చేతి వృత్తులు, పిండి వంటల తయారీ విక్రయాలు, అల్లికలు, బట్టల వ్యాపారం వంటి చిన్న చిన్న వ్యాపారం చేసుకొనేందుకు వినియోగించుకోవాలి. గత ప్రభుత్వంలో స్త్రీనిధి ద్వారా 2022-23లో 82.909 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.350 కోట్లు, 2023-24లో 65,978 స్వయం సహాయక సంఘాలకు రూ 404.76 కోట్లు రుణ సౌకర్యం కల్పించారు. కొత్త ప్రభుత్వం స్త్రీ నిధి రుణాల మంజూరులో తీసుకొచ్చిన మార్పులతో స్త్రీ నిధి రుణం పెరగనుంది. త్వరలో స్త్రీ నిధి రుణాలు జిల్లాలో లక్ష్యం ఎంత ఎన్ని కోట్లు అనే విషయాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రకటించనుంది.

మహిళా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది

రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాలు గ్రామ, మండల సమాఖ్యల ద్వారా అందించే ఆర్థిక చేయూతను పెంచడం మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు తోడ్పడుతుంది. గతంలో ఈ పథకం ద్వారా ఇచ్చే రుణాలు చాలకపోవడంతో అనేకమంది వాటిని కుటుంబ ఖర్చులకు ఉపయోగించుకుంటున్నారు. ఐదు లక్షల పెంచి ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధి కోసం చిరు వ్యాపారాలు చేసుకునేందుకు తోడ్పడుతుంది.

- సుగుణమ్మ, మహిళా సంఘం జిల్లా నాయకురాలు

స్త్రీ నిధి పెంపుతో స్వయం ఉపాధి పొందవచ్చు

గతంలో స్త్రీ నిధి ద్వారా రూ.పదివేల మాత్రమే అందించారు. సొంతంగా పాడి ఆవు కొనుగోలు చేసేందుకు కూడా లేదు. ప్రభుత్వం ఈ పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు తక్కువ వడ్డీతో రుణం తీసుకునే అవకాశం కల్పించడం ఎంతో సంతోషంగా ఉంది. నాతోపాటు ఇతర స్వయం సహాయక సంఘాల సభ్యులు పాడి ఆవులు, చిల్లర దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు ఉపయోగపడుతుంది.

- శైలు, కీనాటంపల్లి, షికారు కాలనీ, యాదమరి మండలం

వైభవంగా వేణుగోపాలస్వామి తెప్పోత్సవం

ప్రజాశక్తి-కార్వేటినగరం: తెపోత్సవ వేడుకలను పురస్కరించుకుని రెండవ రోజు ఆధివారం రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారు పుర వీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగారు. ఈ సందర్భంగా వేకువ జామున స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, అర్చన వంటి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి మూల విరాట్‌ను పట్టు వస్త్ర సుగంధర భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు ధర్మన భాగ్యం కల్పించారు. ఉదయం స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను అలంకరించి తిరుచ్చి వాహనంపై పుర వీధుల్లో వైభవంగా ఊరేగించారు. రాత్రి 7గంటల నుంచి స్కంధపుష్కరిణీలో ఏర్పాటు చేసిన తెప్పపై స్వామివార్లను ప్రతిష్ఠించి 5చుట్లు తిప్పారు. దీంతో తెప్పోత్సవాన్ని తిలకించడానికి హాజరైన ఆశేష జనవాహినికి తెప్పపై

ఆశీనులైన రుక్మిణీ, సత్యబామ సమేత వేణుగోపాలస్వామివారు అభమిచ్చారు. కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో నాగరత్నం, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్‌కుమార్, షారాబ్ సురేష్, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపయోగంగా కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్

నిరుపయోగంగా ఉన్న శానిటరీ కమ్యూనిటీ కాంప్లెక్స్

భూగర్భ నీటి నిల్వ సంపు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో, తహశీల్దార్ ఇతర కార్యాలయాల సముదాయాల వద్ద సచివాలయ ఉద్యోగుల సౌకర్యార్థం రూ.లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నీటి వసతి లేక నిరుపయోగంగా మారింది. ఎస్ఏసి గ్రాంట్ కింద ఒక్కో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ రూ.మూడు లక్షలతో మొత్తం రూ.ఆరు లక్షలతో రెండు కాంప్లెక్స్‌లు నిర్మాణం చేశారు. సోమల సచివాలయం, దిడ్డివారిపల్లి సచివాలయం(సోమల టు) సిబ్బంది సౌకర్యార్థం సానిటరీ కాంప్లెక్స్‌లు నిర్మించారు. రెండు సింథటిక్ ట్యాంకులు, వాటికి పైపులైన్లు కూడా ఏర్పాటు చేశారు. నీటిని నిలువ చేసేందుకు సంప్(భూగర్భ ట్యాంక్) కూడా నిర్మించారు. అయితే నీటి వసతి లేకపోవడం కారణంగా నిర్మించిన నాటి నుంచి నేటి వరకు వాడకం లేక నిరుపయోగంగా పడి ఉన్నాయి. కనీసం సంపుకు మూత కూడా లేకపోవడంతో ఎవరైనా అటుగా వెళ్లినా ప్రమాదవశాత్తు అందులో పడినా అందుకు బాధ్యత ఎవరు వహిస్తారు.? అధికారులు పరిశీలించి నీటి కొళాయి కనెక్షన్ ఏర్పాటు నీటిని సరఫరా చేసి ఆపై శానిటరీ కమ్యూనిటీ కాంప్లెక్స్ సిబ్బందికి ఉపయోగపడే విధంగా చూడాల్సిన అవసరం ఉంది.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయండి

- అక్రమ రవాణా, అసాంఘిక శక్తులను అణచివేయండి
- సీఐలకు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి సూచన

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో పలమనేరు అర్బన్, రూరల్, వి.కోట, గంగవరం మండలాలకు చెందిన సీఐలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. పలమనేరు కర్నాటక, తమిళనాడు సరిహద్దు ప్రాంతం కావడంతో అక్రమ రవాణా కార్యకలాపాలు అధికంగా ఉంటాయని, వాటి కట్టడికి చర్యలు చేపట్టాలని సీఐలకు సూచించారు. శాంతి భద్రతల విషయంలో ఎవరినీ ఉపేక్షించొద్దని, అందుకు వారి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రధానంగా గంజాయి రవాణాను పూర్తి స్థాయిలో కట్టడి చేయాలన్నారు. అదేవిధంగా పలమనేరు పట్టణం, వి.కోటలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. సమావేశంలో సీఐలు మురళీ మోహన్, నరసింహ రాజు, ప్రసాద్, సోమశేఖర్ రెడ్డిలు ఉన్నారు.

పాయలగుట్టలో తీరిన తాగునీటి సమస్య

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ పాయలగుట్టలో నెలకొన్న సమస్యలపై ప్రజాశక్తి వరుస కథనాలు ప్రచురించింది. స్పందించిన సర్పంచ్ రెడ్డప్ప, పంచాయతీ కార్యదర్శి మేనక ఇరువురు గ్రామానికి వెళ్లి బోరు మోటారుకు మరమ్మతులు చేయించారు. ఆదివారం మో టారు ఏర్పాటు చేయించడంతో బోరులోంచి నీరు సంవృద్ధిగా వచ్చాయి. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ రెడ్డప్ప మాట్లాడుతూ గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేశామని కొందరి గృహాలలో బల్బులు లేకపో వడంతో వారికి బల్బులు కొని అందించినట్లు తెలిపారు.

పురాణం త్యాగమూర్తి శర్మ మృతికి రచయితల సంతాపం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రముఖ సాహితీవేత్త, సీనియర్ జర్నలిస్టు పురాణం త్యాగమూర్తి శర్మ శనివారం రాత్రి బెంగళూరులో మరణించారు. తెలుగు ఆంగ్ల భాషల్లో ఎన్నో మంచి పుస్తకాలను రాసి, ప్రిన్సిపల్‌గా ఎంతోమంది విద్యార్థులకు మంచి మార్గ నిర్దేశం చూపి, మదనపల్లి రచయితల సంఘం ద్వారా సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలను ఎన్నింటినో వైభవంగా నిర్వహించి, పత్రికా విలేఖరిగా, ఆంధ్ర సాహిత్య అకాడమీ సభ్యుడిగా విశేష సేవలు అందించిన మదనపల్లి రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు పురాణం త్యాగమూర్తి శర్మ ఆకస్మిక మృతి పట్ల చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య సమన్వయకర్తలు పలమనేరు బాలాజీ, సాకం నాగరాజ తీవ్ర సంతాపాన్ని తెలిపారు. వారి మృతి తెలుగు సాహిత్యానికి తీరని లోటు అని అన్నారు. పలమనేరు గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్.మాధవ్, ప్రధాన కార్యదర్శి డి.కుమార స్వామి రెడ్డి, తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసీనాధం నాయుడు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి నాయకులు కవులు యుగంధర్, గిరిధర మూర్తి, రచయితలు జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, దోర్నాదుల సిద్దార్థ, గండికోట వారిజ, గ్రంథాలయ అధికారి హేమ కుమార్ పాల్గొని పురాణం త్యాగమూర్తి శర్మకి నివాళులర్పించారు.

యువకుడిపై కత్తితో దాడి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: యువకుడిపై మరో యువకుడు కత్తితో దాడి చేసిన సంఘటన ఆదివారం మండలంలోని పుత్తూరు క్రాస్ వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని పుల్లూరు క్రాస్ వద్దనున్న వైన్ షాపు వద్ద ఆదివారం సాయంత్రం అదే మండలానికి చెందిన ఇద్దరి యువకులు శంకర్, కిషోర్‌ల మధ్య ఘర్షణ జరిగింది. వ్యవసాయ పొలాల వద్ద ఇసుక సామన్ల విషయంగా ఇరువురి మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఈ విషయంగా మద్యం మత్తులో ఉన్న కిషోర్ అనే యువకుడు శంకర్‌పై కత్తితో దాడి చేశాడు. దీంతో శంకర్‌కు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు అతన్ని 108 ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

పలమనేరులో వి కేర్ ఐవిఎఫ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలోని వి కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఐ వి ఎఫ్ కేర్ సెంటర్‌ను ఆదివారం ప్రారంభించారు. ప్రజల వద్ద నుంచి విశేష స్పందన లభించిందని సంస్థ అధినేత డాక్టర్ ఖలీల్ తెలిపారు. ఉచిత క్యాంప్‌కి 15 సంవత్సరాల అనుభవం కలిగిన డాక్టర్లు అంజు మున్నీసా, తనుజు ఇన్ ఫెర్టిలిటి, స్పెషలిస్ట్ హాజరు అయ్యారు. వియ్. కేర్ ఇవి. ఎఫ్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా సంతాన సాఫల్య కేంద్రం పలమనేరు పరిసర ప్రాంతాల నుంచి 100 పైగా సంతానం లేని దంపతులకు ఉచిత రిజిష్ట్రేషన్, ఉచిత స్కానింగ్, పగ మర్యకణాల పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో ప్రజల వద్ద నుంచి వస్తున్న విన్న పాలకు పరిష్కారం చూపాలని సీపీఎం జిల్లా కార్య దర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఆది వారం ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వివిధ సమస్యలతో ప్రతి సోమవారం కలెక్టరేట్‌కు వస్తున్నారన్నారు. తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఎంతో ఆశతో వస్తున్నారని వారు గంటల తరబడి వేచి ఉండి అర్జీలు ఇస్తున్నారని తెలిపారు. అయితే పరిష్కారం అంతంత మాత్రమే ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు నిరంతరం సమీక్షలు పెట్టి వాటికే పరిమితం అవుతున్నారే తప్ప పరిష్కారం చేసే దిశగా చర్యలు లేవని అసహనం వ్యక్తం చేశారు. సిపిఎం దృష్టికి వచ్చిన సమస్యలను గత రెండు వారాల ముందు ఇచ్చిన పరిష్కారం చేయాలని కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అందులో అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని, జిల్లాలో వైద్య సేవల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, గొర్రెల మేకల పెంపకార్ల సహకార సంఘంలో జరిగిన అవకతవకలపై చర్య తీసుకోవాలని, పుంగనూరులో క్వారీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, డిఆర్డిఎలో సంఘ మిత్రులను ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా తొలగిస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటి రకరకాల సమస్యలపై తెలిపిన వాటి గురించి అతిగతి లేకుండా పోయిందన్నారు. పార్టీగా ఇచ్చిన సమస్యల మీద ఇలా ఉంటే సామాన్య జనం ఇచ్చే సమస్యలపై ఎలా స్పందిస్తున్నారో అర్థం చేసుకోవ చ్చునన్నారు. ప్రతి సమస్య అధికార పార్టీ వాళ్ళు చెప్పితే చేస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సమస్యలను పరిష్కారం వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పుంగనూరు రచయితలకు బెంగళూరులో సన్మానం

ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరుకు చెందిన రచయితలకు గొప్ప గౌరవం దక్కింది. కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య వారు బెంగళూరులో ఇండోఏషియన్ అకాడమి సంస్థ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 78మంది కవయిత్రులతో కవి సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు సుబ్రమణ్య శర్మ ఏసియాన్ అకాడమీ ప్రొఫెసర్ ఏకంబరంలు పాల్గొన్నారు. పుంగనూరుకు చెందిన ఎస్.ప్రవంతి, కె.గాయత్రిదేవి, ఎస్.హసీనాబేగం, ఎస్.రహత్ జాన్‌లు వేదికపై మహిళ చైతన్యం, నేటి మహిళా, భరతమాత గొప్పతనం వంటి తమ కవితలతో అద్వితీయమైన ప్రతిభను కనబరిచారు. చిత్తూరుకి చెందిన కవయిత్రులు మిట్ట లక్ష్మి, సంధ్యా శర్మలు కూడా తమ ప్రతిభా పాటవాన్ని చాటుకున్నారు. ప్రతిభ కనపరిచిన కవయిత్రులను భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు సుబ్రమణ్య శర్మ, ఏసియాన్ అకాడమీ ప్రొఫెసర్ ఏకంబరం, వివి.గిరి కవులను ఘనంగా సన్మానించారు. కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య వారు వీరిని ఘనంగా సత్కరించారు. పుంగనూరు కవయిత్రులకు ఆంధ్రవారు తమ ఆడపడుచులని వారికి బెంగళూరు పుట్టినిల్లుగా కొనియాడారు.

దర్గాగా కాలువ స్థలం కబ్జా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలకేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఎల్ఐసీ కాలనీలో కాలువ పోరంబోకు స్థలాన్ని అధికార పార్టీకి చెందిన నేత ఒకరు దర్గాగా ఆక్రమించుకున్నాడు. సుమారు 30 అడుగుల మేర కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి అందులో బోర్ కూడా వేశాడు. ఆదివారం సెలవు దినం కావడంతో రెవెన్యూ యంత్రాంగం ఎవరూ విధుల్లో లేనిది చూసి సదరు వ్యక్తి పక్కాగా ఆక్రమణకు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై తొట్టంబేడు తహశీల్దార్ మధుసూదన రావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

పుంగనూరు సిఐగా శ్రీనివాసులు బాధ్యతలు

ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరు అర్బన్ సిఐగా శ్రీనివాసులు చిత్తూరు వీఆర్ నుంచి బదిలీపై వచ్చారు. ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్‌పై ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. కొత్త ట్రాఫిక్ రూల్స్ ప్రకారం అందరు నడుచుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

హార్వర్డ్ పాఠశాలలో కంటి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: హార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం రాంనగర్ కాలనీలోని నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా భాస్కర్ నాయుడు మాట్లాడుతూ బెంగుళూరు శంకర కంటి వైద్య నిపుణులు చిత్తూరు నగర, పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ల అవసరమైన వారికి ఉచిత రవాణా భోజన సౌకర్యం కల్పించి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాల్లో 500మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. 31వ డివిజన్ మాజీ కౌన్సిలర్ ప్రస్తుత కోఆప్షన్ సభ్యులు కొలకిరణ్ మాట్లాడుతూ హార్వర్డ్ స్కూల్ కరస్పాండెంట్ భాస్కర్ నాయుడు ఎంతో సేవా దృక్పథంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.

రాఖీ పండుగకు హెల్మెట్లు బహూకరించండి

- చిత్తూరు ట్రాఫిక్ సిఐ నిత్యబాబు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సోదరుల పట్ల అభిమానం ఉన్న అక్క చెల్లెమ్మలు రాఖీ పండుగ రోజున వారు నిండు నూరేళ్ళ ఆరోగ్యంగా జీవించాలని కోరుతూ రాఖీతో పాటు హెల్మెట్లు బహూకరించాలని చిత్తూరు ట్రాఫిక్ సిఐ నిత్య బాబు కోరారు. మోటారు వాహన నూతన చట్టంలోని మార్పులు, చిత్తూరు నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ప్రజాశక్తి తెలియజేస్తూ..

ప్రజాశక్తి: రాఖీ పండుగ రోజున హెల్మెట్లు బహూకరించాలని వినూత్నంగా పిలుపునివ్వడానికి కారణం..?

ట్రాఫిక్ సిఐ: ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడుతున్న వారంతా హెల్మెట్లు ధరించకపోవడమే కారణం.. ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్లు ధరిస్తే చాలా వరకు ప్రమాదాలు నివారించవచ్చు. అందుకనే ఈ రాఖీ పండుగ సందర్భంగా అక్క చెల్లెమ్మలు తమ సోదరులకు హెల్మెట్లు ప్రధానం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

ప్రజాశక్తి: చిత్తూరు నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

ట్రాఫిక్ సిఐ: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చిత్తూరు ట్రాఫిక్ డిఎస్పి, నగర కమిషనర్‌తో చర్చలు జరపడం జరిగింది. నగరంలోని ప్రధాన వీధుల్లో ఆక్రమణకు గురైన ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించడం జరిగింది. కాలువల ఆక్రమణలను తొలగించి రోడ్లు విస్తరించే కార్యక్రమం జరుగుతోంది. ఎప్పుడూ రద్దీగా ఉంటే చర్చి వీధి, బజారు వీధిలో వన్ సైడ్ పార్కింగ్ ఏర్పాటు చేశాం.

ప్రజాశక్తి: మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

ట్రాఫిక్ సిఐ: మద్యం సేవించి వాహనాలు వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. కొత్త మోటార్ వాహన చట్టం ప్రకారం పెనాల్టీలు వేస్తున్నాం. దాదాపు ఈ రెండు నెలల కాలంలో రూ.30లక్షలకు పైగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి నుంచి పెనాల్టీల రూపంలో వసూలు చేయడం జరిగింది.

ప్రజాశక్తి: మద్యం సేవించి వాహనం నడిపితే నూతన మోటార్ వాహన చట్టం ప్రకారం ఎలాంటి జరిమానలు విధిస్తున్నారు..?

ట్రాఫిక్ సిఐ: మద్యం తాగి వాహనం నడిపితే మొదటి తప్పుగా పదివేలు జరిమానాలతో పాటు ఆరు నెలలు జైలు శిక్ష, రెండవసారి పట్టుబడితే రూ.15వేలు జరిమానా, 3 సంవత్సరాలు జైలు శిక్ష అంబులెన్సుకు దారి ఇవ్వకపోతే రూ.10వేల జరిమానా విధించడం జరుగుతోంది.

ప్రజాశక్తి: నూతన మోటార్ వాహన చట్టంలోని మార్పులు ఎలా అమలవుతున్నాయి..?

ట్రాఫిక్ సిఐ: మోటారు వాహన చట్టంలోని సెక్షన్ 200లను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 1 నుంచి నూతన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. గత చట్టం కంటే నూతన చట్టంలోని నిబంధనలు కఠినంగా ఉన్నాయి. గతంలో జరిమానాలతో సరిపెట్టేవారని, ఇప్పుడు అదనంగా జైలు శిక్ష కూడా విధించేలా చట్టంలో మార్పులు చేశారు. వీటిపై అవగాహన కల్పిస్తున్నాం.

ప్రజాశక్తి: మైనర్లు వాహనాలు నడిపితే ఎలాంటి శిక్షలు ఉంటాయి..?

ట్రాఫిక్ సిఐ: నూతన చట్టం ప్రకారం మైనర్ వాహనం నడిపితే తల్లి దండ్రులు లేదా సంరక్షకులకు మూడేళ్ల జైలు శిక్ష, రూ.25వేల జరిమానా విధించే అవకాశం ఉంది. మైనర్ రైడింగ్, ట్రిపుల్, ర్యాష్, స్నేక్ డ్రైవింగ్ ఇలా రకరకాల డ్రైవింగ్‌లతో తోటి చోదకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై చట్టంలో కఠినం నిబంధనలు ఉన్నాయి.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకూ కలెక్టరేట్‌లో ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. వాటికి సంబంధించి అక్కడికక్కడే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని ఆదేశించారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య పురస్కారాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-పుంగనూరు: భారత మాజీ రాష్ట్రపతి, దివంగత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్.సరోజనమ్మ తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తితో జీవితాన్ని ఆరంభించి, భారతదేశ రాష్ట్రపతిగా అత్యున్నత హోదా అలంకరించి, గురువుల ఔన్నత్యాన్ని చాటి, దేశ అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అదే స్ఫూర్తితో పనిచేస్తూన్న ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు, ప్రధానాచార్యులు, విద్యారంగ అభ్యున్నతికై పాటుపడుతూన్న వారితో పాటు వైద్య, సామాజిక, సాంస్కృతిక, ఇతర వృత్తి రంగాల్లో శిక్షణ అందిస్తూన్న గురువుల సేవలను కూడా గుర్తించి, రాధాకృష్ణన్ 126వ జయంతిని పురస్కరించుకుని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సెప్టెంబర్ 8న తిరుపతిలో చేపట్టనున్న గురుపూజోత్సవం కార్యక్రమంలో జీవిత సాఫల్య బంగారు నంది పురస్కారాలు, ఎక్సలెన్సీ పురస్కారాలు, ఉత్తమ గురువుల పురస్కారాలతో అర్హులైన వారిని గౌరవంగా సత్కరించాలని నిర్ణయించుకుంది. అలాగే అవార్డుల కోసం అర్హులైన వారి నుంచి ఆగస్టు 28లోగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల వారు తమ వ్యక్తిగత, సేవా రంగాల పరిచయాలతో దరఖాస్తులను 6302908528, 9705313061, 9440225924 వాట్సాప్ నెంబర్లకు పంపాలని, అభ్యర్థుల ఎంపికలో షరతులు వర్తిస్తాయని కూడా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖాదర్ బాష షేక్, డాక్టర్ యోగేష్ బాబు తుంగ, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్, హోంగార్డులపై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): గ్రావెల్ అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిసినా విధుల పట్ల నిర్లక్ష్యం చేసినందుకు చంద్రగిరి పోలీస్టేలో పనిచేస్తున్న కానిస్టేబుల్ యస్.బసవయ్య(2882), హోం గార్డ్ సుధాకర్(1457)లపై ఎస్పీ సుబ్బరాయుడు సస్పెండ్ వేటు వేశారు. చంద్రగిరి మండలం మల్లయ్య పల్లి గ్రామం నుంచి అక్రమంగా గ్రావెల్‌ను తవ్వి, టిప్పర్ లారీల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నట్లు చంద్రగిరి సీఐకి స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై విచారించి గ్రావెల్ అక్రమ రవాణాను అడ్డుకొని చర్యలు తీసుకోవాలని చంద్రగిరి రక్షక్ మొబైల్ హెడ్ కానిస్టేబుల్ ఎస్.బసవయ్య, హోంగార్డు సుధాకర్‌లను సిఐ ఆదేశించారు. సదరు రక్షక్ మొబైల్ పోలీసులు అక్రమ గ్రావెల్ తవ్వకాలను, రవాణాను అడ్డుకోకపోగా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోలేదని స్థానికులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే స్పందించి విచారణ జరిపారు. అక్రమార్కులకు వంతపాడినట్లు నిరూపణ కావడంతో క్రమశిక్షణ చర్యలలో భాగంగా సదరు రక్షక్ మొబైల్ హెడ్ కానిస్టేబుల్, హోంగార్డులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చి, అలాగే చంద్రగిరి సీఐకి చార్జి మెమో ఇచ్చారు. జిల్లాలో ఎవరైనా అవినీతికి పాల్పడిన లంచం తీసుకున్న, విధులలో అలసత్వం వహించిన, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తన కలిగినా, అట్టి వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించించేది లేదని ఘాటుగా జిల్లా పోలీసులులను ఎస్పీ సుబ్బరాయుడు హెచ్చరించారు.

పాడి ఆవులకు ప్రసిద్ధి.. పుంగనూరు.!

ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరు మండలం పాడి ఆవులకు ప్రసిద్ధిగాంచింది. వ్యవసాయం కోసం ఏళ్ల నాటి నుంచి పాడి ఆవులు, ఎద్దుల కోసం రాష్ట్రం నుంచే కాకుండ ఇతర రాష్ట్రాల నుంచి రైతులు కొనుగోలు చేసేందుకు పుంగనూరుకు వస్తుంటారు. అందుకే పుంగనూరులో ప్రతి వారం అనాధిగా పశువుల సంత గొప్పగా జరుగుతోంది. అలాగే ఏడాధికోసారి నెల రోజుల పాటు పూర్వం నుంచి గొప్ప పశువుల పరస నిర్వహిస్తున్నారు. ఈ సంతలో పశువులు కొనుగోలు, అమ్మకాలకు కర్నాటక, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వ్యాపారులు, రైతులు ఈ సంతలకు వస్తుంటారు. ఇప్పటికి పుంగనూరు ఎద్దల పరస అంటే ఓ ప్రత్యేకత సంతరించుకుంది. గతంలో నాటు ఆవులు అధికంగా ఉండేవి. కాల క్రమేణ సంకరజాతి పాడి ఆవులు, హెచ్‌ఆఫ్, జెర్సీ, హ్గలిస్టన్, సింధి, షాహివాల్స్ జాతీకి చెందినవి రావడంతో వీటిపై మండలంలో వ్యాపారస్తులు దృష్టి సారించి అధిక శాతం అభివృద్ధి చేస్తున్నారు. ఈ జాతికి చెందిన పాడి ఆవులు చాలా సున్నితంగా ఉంటాయి. కనుక అధిక ఎండ వేడిమిని తట్టుకోలేవు. అలాగే ఈ ప్రాంతంలో సంకరజాతికి చెందిన పాడి పశువులు అభివృద్ధి చెందడానికి వాతావరణ అనుకూలంగా ఉండటమే ఇందుకు కారణం. ఈ జాతికి చెందిన హెచ్‌ఎఫ్ పాడి ఆవు రూ.లక్ష వరకు ఉంటుంది. అలాగే జాతిని, అకారాన్ని బట్టి వాటి వెల నిర్ణయించబడుతుంది. వీటి ద్వారా పాలదిగుబడి సుమారు 20 నుంచి 30 లీటర్ల వరకు రెండు పూటల ఇవ్వడంతో రైతులు ఆసక్తితో వీటిపై మొగ్గు చూపారు. అంతే కాక పట్టణంలో పౌల్ట్రిఫాంలో ఆవుల పోషణ నిర్వహణకు కొంత మేర ఎక్కువ పెట్టుబడి వెచ్చించాల్సి వస్తోంది. అయితే గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ఖర్చుతో పాడి ఆవుల పోషణ తక్కువ కావడం, ఆదాయం ఎక్కువ ఉంటోంది. గెదెలు, నాటి ఆవులులాగా కాక ఈ జాతి పాడిఆవులు ఒకటన్నర సంవత్సరంలోపు మంచి ధాణా, పశుగ్రాసం వేస్తే ఎదుగుదలకు వస్తాయి. గర్భం దాల్చి, ప్రసవించిన 40రోజులకు ఇంజక్షన్ ద్వారా తిరిగి గర్భం దాల్చే విధంగా చేయడం జరుగుతోంది. ప్రసవించినప్పటి నుంచి సుమారు 8నెలల పాటు గర్భంలో దూడ పెరుగుతున్నా, పాలు దిగుబడి వస్తు ఉంటుంది. అందుచేత ఎక్కువ మంది రైతులు వీటి మీద ఆధారపడి లాభాల దిశగా పయణిస్తున్నారు. నాణ్యమైన పాడి ఆవులు నమ్మకమైన వ్యాపారస్తులు ఈ ప్రాంతంలో ఉండటంతో తెలంగాణ, కోస్తా, అనంతపురం, కడప, మధ్యప్రదేశ్, జగదల్‌పూర్, చతీష్‌గడ్, రాయపూర్, కర్నాటక రాష్ట్రంలోని మాండ్య, బళ్ళారి, మైసూర్, దావణగిరి, హుబ్లీ, చెన్నై, తదితర పొరుగు రాష్ట్రాల నుంచి రైతులు ఎక్కువ సంఖ్యలో కొనుగోలుకు వస్తుంటారు. చుట్టుపక్కల గ్రామాల వారు కూడా కొనుగోలు చేస్తుంటారు. అంతేకాక ఇక్కడి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం, అలివేలు మంగాపురంలోని భీమాస్, మయూరిడైరీ, వైజాగ్ విశాఖ డైరీలకు విశేషంగా పాడి ఆవులను కొనుగోలు చేస్తుంటారు.

మా పెద్దల నుంచి ఇదే వ్యాపారం..

మా పెద్దల కాలం నుంచి అందరు పాడి ఆవుల వ్యాపారం చేస్తున్నారు. 30సంవత్సరాలుగా నేను ఇదే వ్యాపారంలో ఉన్నాను. ఇతర రాష్ట్రాల నుంచి మాపై నమ్మకంతో కొనుగోలు చేసేందుకు వచ్చే రైతులకు మంచి జాతి ఆవులను అమ్ముతుంటాము. గతంలో ఇడుపుల పాయలోని వైఎస్ఆర్ పౌల్ట్రిఫాంకు అతిప్రితిపాత్రమైన షాహివాల్ పాడి ఆవులను అందించడం మరువలేని అనుభూతి. అందుచేత రైతులకు ఈ ఊరి మీద , వ్యాపారుల మీద అపార నమ్మకం ఉంది కాబట్టిపాడి ఆవులకు ప్రసిద్ధిగా మారింది.

- ఆవుల అమరేంద్ర, వ్యాపారి

దొంగ బాబాను తరిమికొట్టాలి: జన విజ్ఞాన వేదిక

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: తడ మండలంలోని కొండూరు గుంట భూములను ఆక్రమించి లైసెన్స్ లేకుండా వైద్యం చేస్తున్న దొంగ బాబాను తరిమికొట్టాల్సిన అవసరం ఉందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ప్రతినిధులు అన్నారు. కృష్ణాజిల్లా నుండి శేషగిరిరావు అనే దొంగ బాబా సూళూరుపేట సమీపంలో తడ మండలం వద్ద సుందరపురంలో 6ఎకరాల 65సెంట్లు భూమి సర్వే నెంబర్ 148లో కబ్జా చేసి శక్తిపీఠం ఏర్పాటు చేస్తున్నానని, క్షుద్ర పూజలు చేసి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. వెంకటేశ్వర స్వామితో డైరెక్ట్‌గా మాట్లాడి జబ్బులు నయం చేస్తున్నానని చెప్పి తాను 24గంటలు పూజలు చేసి అందుకు ప్రజల వద్ద రూ.20వేల వసూలు చేస్తున్నారన్నారు. జంగాలగుంటలో ఒక మహిళ వద్ద 7వేలు డబ్బులు తీసుకొని వైద్యం చేశాడు. జబ్బు తగ్గకపోగా వైద్యం వికటించి ఆమె చనిపోయింది. ఈ విషయం వెలుగులోకి రాకుండా చేశాడన్నారు. మూఢనమ్మకాలను ప్రచారం చేసి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మోసపు వైద్యం పేరుతో దొంగ పూజలతో అమాయక ప్రజల నుంచి వేలకొలది డబ్బులను లూటీ చేస్తూ అమాయక ప్రాణాలతో చలగాటం ఆడుతున్నాడని మండిపడ్డారు. ఎటువంటి లైసెన్స్ లేకుండా ఆయుష్ డిపార్ట్మెంట్ అనుమతి లేకుండా ఆయుర్వేద వైద్యం చేయడం చట్ట విరుద్ధం కావున అతనిని వెంటనే అరెస్టు చేసి అతని కబ్జా చేసిన పొలం నుంచి వెంటనే అతని తరిమివేసి గ్రామంలోని ఉమ్మడి కార్యక్రమాలకు ఉపయోగపడేటట్లు చేయాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ తరపున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ నుంచి పెంచలయ్య, బుజ్జయ్య, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎస్ చెంగయ్య, కృష్ణారావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జేజే రాజశేఖర్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, జనవిజ్ఞాన వేదిక సూళ్లూరుపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజేష్ బాబు, రామ్మూర్తి కమిటీ సభ్యులు సర్దార్, మస్తాన్, సిఐటియు నాయకులు సుధాకర్ రావు, మునేయ్య,పద్మనాభయ్య, లక్ష్మయ్య, సుధాకర్, నాగరాజు, నవీన్ కుమార్, రమణయ్య, యువత వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రుయాలో భద్రత డొల్ల

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: పేదల పెద్దాసుపత్రిగా పేరు గడించిన తిరుపతి రుయా ఆసుపత్రిలో భద్రత కరువేనని చెప్పవచ్చు. నిరుపేదలు, సామాన్యులు ఉండే చోట అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనుబడుతోంది. ఆరోగ్యం మాట దేవుడెరుగు కనీసం రక్షణ లేకుండా పోతోంది. దీంతో దొంగలు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. రోగులు, వారి సహాయకులను లక్ష్యంగా చేసుకుని, మాయమాటలు చెప్పి వారి వద్ద ఉన్న సొమ్మును కాజేస్తుండడం గమనార్హం. శ్రీవేంకటేశ్వర రామ నారాయణ రుయా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (ఎస్‌విఆర్‌ఆర్‌జిజిహెచ్). రుయా ఆసుపత్రిగా అందరికి సుపరిచితమే. రాయలసీమ ప్రాంతంలోనే ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అతిపెద్ద పేదల పెద్దాసుపత్రి ఇది. రాయలసీమలోని ఉమ్మడి చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలతో పాటు కోస్తాంధ్రకు చెందిన ఉమ్మడి నెల్లూరు జిల్లా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని సరిహద్దు ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది ప్రజలకు ఇదే ప్రధాన ఆసుపత్రి. ఇక్కడ నిత్యం ఓపి సేవల నిమిత్తం 1200 నుంచి 1500 మంది వరకు వస్తుంటారు. సోమ, మంగళవారాల్లో ఓపి సంఖ్య 2000కు పైగా ఉంటుంది. 1000 పడకల సామర్థం గల ఈ ఆసుపత్రిలో నిత్యం 1500కు పైగా రోగులు చికిత్స పొందుతుంటారు. పడకలు చాలక స్ట్రెక్చర్లపై, వీలు చైర్లపై రోగులు చికిత్స పొందడం ఇక్కడ నిత్యకృత్యం. అత్యంత ప్రాచీనమైన ఎస్‌వి మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఈ ఆసుపత్రి సేవలందిస్తుంది.

ఎస్‌విఎంసి నుంచి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, దేశ విదేశాల్లో స్థిరపడిన అనేక మంది ప్రముఖ వైద్యులు ఈ కళాశాల నుంచి వైద్య పట్టా పొందిన ఘన చరిత్ర కలది. రుయా ఆసుపత్రికి అదనంగా ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల (గవర్నమెంట్ మెటర్నటీ హాస్పిటల్), చిన్నపిల్లల ఆసుపత్రి (చిల్డ్రన్స్ హాస్పిటల్) వైద్యసేవలు అందిస్తున్నాయి. రుయా అత్యవసర విబాగానికి రోజుకు 500మందికి పైగా రోగులు అత్యవసర చికిత్స నిమిత్తం వస్తుంటారు. వందలాది మంది ఎంబిబిఎస్, పిజి విద్యార్థులు, శ్రీపద్మావతి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు చెందిన నర్సింగ్ విద్యార్థులు, పారామెడికల్ విద్యార్థులు, పలు విభాగాలకు చెందిన వైద్య అధ్యాపకులు, వైద్యనిపుణులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, సెక్యూరిటీ, పారిశుద్ద కార్మికులు, వీరికి తోడు వివిధ ప్రయివేట్ నర్సింగ్ కళాశాల నుంచి సుమారు వెయ్యికి పైగా నర్సింగ్ విద్యార్థులు ఇక్కడ సేవలందిస్తుంటారు. సుమారు 20 వేల మంది నిత్యం ఇక్కడ వైద్యసేవలు పొందడం, విధులు నిర్వహించడం, శిక్షణ పొందడం తదితర వాటిని చేస్తుంటారు. జిగ్‌జాగ్‌గా ఉండే రుయాలో ఎప్పుడు ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి. ఇంతటి ప్రాముఖ్యత కల్గిన ఈ ఆసుపత్రిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. నిత్యం ఏదో ఓ చోట చోరీలు జరుగుతూనే ఉంటాయి. రోగులు, రోగులు సహాయకులు నిత్యం ఇబ్బందులు పడుతూనే ఉంటారు. కొన్ని బయటకు వస్తాయి. కొన్ని చెప్పుకోకనే బాధితులు వెళ్లిపోతుంటారు. పలు చోరీలకు పాల్పడే పాతనేరస్తులు సైతం రుయా ప్రాంగణాన్ని తమ అడ్డాగా మార్చుకుంటున్నారు. ఇటీవల చోటు చేసుకున్న ఘటనలు భద్రత లేమిని ఎత్తి చూపుతున్నాయి. అప్పుడప్పుడు గుర్తి తెలియని వ్యక్తులు వార్డుల్లోకి ప్రవేశించి, అక్కడ చికిత్స పొందుతున్న వారిని ఏమార్చి వారి వద్దనున్న నగలు, నగదు దోచుకెళ్లడం పరిపాటిగా మారింది. పైగా ఇటీవల నకిలీ వైద్యులు తంతు కూడా వెలుగు చూసింది. నాలుగు రోజుల క్రితం రుయా ప్లాస్టిక్ సర్జరీ వార్డులో సత్యసాయి జిల్లా మదనపల్లికి చెందిన అశోక్, విజయశాంతి దంపతుల కుమార్తె కీర్తిక (3)కు ప్లాస్టిక్ సర్జరీ నిమిత్తం రుయాలో అడ్మిట్ అయ్యారు. వారిని టార్గెట్ చేసిన ఓ వ్యక్తి నకిలీ డాక్టరు వేషం వేసి, వారి వద్దకు వెళ్లి మాటలు కలిపి, అర్జెంట్‌గా స్కాన్ చేయాలని చెప్పి ఆధార్‌కార్డు హాట్‌కాపీ అడిగాడు. అది ఫోన్‌లో ఉందని చెప్పడంతో ఆ ఫోన్ తీసుకుని జిరాక్స్ సెంటర్‌కు వెళ్లి పాస్‌వర్డును సైతం తీసుకుని పారిపోయాడు. బాధితుల అకౌంట్‌లో ఉన్న 35వేల రూపాయలను కాజేశాడు. ఎంతకి ఆ వ్యక్తి తిరిగి రాకపోయేసరికి తాము మోసపోయామని గ్రహించిన బాధితులు వెస్ట్ పోలీసులను ఆశ్రయించారు. ఇంత జరిగిన రుయా అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడం గమనార్హం. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, భవిష్యత్తుల్లో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని, రోగులు, వారి సహాయకులు కోరుతున్నారు.